Publised from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 50 | శనివారం | ఆగస్టు 29, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 50 | Saturday | 29 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinakda, Tirupathi Circulated at Andharapradesh & Telangana



శ్రీవారి దర్శనానికి

## భారీ నిరీక్షణ..

- నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు, బయట బారులు
- గురువారం రూ.4.45 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

**తిరుమల, ప్రజాభూమి ప్రతినిధి,:** తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో తిరుమల కొండపై రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

వివరాలు 2లో..

# పనితీరే ప్రామాణికం...



**నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం**

- విజన్ ప్లాన్ పై ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యం తోనే మెరుగైన ఫలితాలు
- అన్ని స్థాయిల్లోనూ పొలిటికల్ గవర్నెన్స్ ఉండాల్సిందే.
- నియోజకవర్గ విజన్ ప్లాన్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి సమీక్ష
- ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్ తో సీఎం మాట్లాడారు.

నియోజక వర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రథమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్ ను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలది కీలక పాత్ర అని చెప్పారు. రూపొందించుకున్న కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లకు అనుగుణంగా ఆయా రంగాల్లో వృద్ధి నమోదు చేసేలా పని చేయాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

2 పేజీలో..

538కి చేరిన

# మృతులు..

**1400మందికి పైగా గల్లంతు**



**ఖాట్మాండు :** నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 538కి చేరింది. వందలాది మంది విదేశీయులతో కలిపి సుమారు 1400మందికి పైగా గల్లంతయ్యారని నేపాల్ పోలీసులు వెల్లడించారు. నేపాల్‌లోని ప్రభావిత ప్రాంతంలో శుక్రవారం ఉదయం అధికారులు తాజాగా మరో వరద హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రాంతంలో రెండు సరస్సుల్లోనూ నీరు పూర్తిగా ఖాళీ అయ్యేంత వరకు వరద ముప్పు ఉంటుందని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ అధికారి ఒకరు పేర్కొన్నారు. శుక్రవారం ఒక సరస్సులో నదీ ప్రవాహం పెరిగినట్లు తెలిపారు.

2 లో



స్వార్థం, అధికార దాహం కోసం ఎవరినైనా బలిచేసే

## వ్యక్తి జగన్

**మంత్రి కొలుసు పార్థసారథి**

- అధికారులు, పారిశ్రామికవేత్తలను జైలుపాలు చేసిన చరిత్ర జగన్ ది అన్న పార్థసారథి
- జగన్ కారణంగా ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి జైలు జీవితం తప్పలేదని వ్యాఖ్య
- శ్రీనివాసన్ వంటి పారిశ్రామికవేత్తలను కూడా వివాదాల్లోకి లాగేశారని విమర్శ

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** వైసీపీ అధినేత జగన్ పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. జగన్ తన స్వార్థం, అధికార దాహం కోసం ఎవరినైనా బలి చేయడానికి వెనుకాడరని... అధికారులు, పారిశ్రామి కవేత్తలను జైలుపాలు చేసిన ఘోరమైన చరిత్ర ఆయనదని మండిపడ్డారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం అమాయక అధికారుల జీవితాలతో జగన్ ఆడుకున్నారని ఆరోపించారు.

- మిగతా 2లో..

ఒంగోలు తాగునీటి

## కష్టాలకు చెక్..

**రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు**

- ఒంగోలు నగరానికి 24 గంటల తాగునీటి సరఫరాకు శ్రీకారం
- అమృత్ 2.0 ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- రూ.424.42 కోట్ల అంచనా వ్యయంతో పథకం అమలు
- 51 వేలకు పైగా ఇళ్లకు కొత్తగా కనెక్షన్లు.. 605 కి.మీ. పైప్‌లైన్

2 లో..



**ప్రజాభూమి ప్రతినిధి, ఒంగోలు :** ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరానికి 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు.

రెండు రోజుల

## నష్టాలకు బ్రేక్..

**లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు!**

- 2 రోజుల నష్టాలకు భారత మార్కెట్లు బ్రేక్
- 330 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 84 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- ఐటీ, ఫార్మా, మెటల్ షేర్లలో కొనుగోళ్లు
- అత్యుత్తమ రంగంగా నిలిచిన నిఫ్టీ ఐటీ

2 పేజీలో..

**ముంబయి :** వరుసగా రెండు రోజుల నష్టాలకు భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం బ్రేక్ వేశాయి. ఐటీ, ఫార్మా, మెటల్ షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలు లాభాల్లో ముగిశాయి. దీంతో ఇన్వెస్టర్లలో కొంత ఉత్సాహం కనిపించింది.సెన్సెక్స్ 330.92 పాయింట్లు పెరిగి 77,264.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 84.80 పాయింట్లు లాభపడి 24,175.65 వద్ద ముగిసింది.

పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు

## సమర్థంగా నెరవేర్చాలి

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్
- ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళతారని వ్యాఖ్య



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వివరాలు లోపలి పేజీలో



రష్యాను బెదిరించిన

## అమెరికా ?

**సిఐఎ డైరెక్టర్ మాస్కో పర్యటనపై మీడియా కథనాలు**

**వాషింగ్టన్ :** సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) డైరెక్టర్ జాన్ రాట్క్లిఫ్ ఇటీవల రష్యాలో పర్యటించడం సంచలనంగా మారింది. ఈ పర్యటన గురించి ఎలాంటి వివరాలు అధికారంగా వెల్లడికాలేదు. అయితే నాటో సభ్య దేశాలపై దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా

- మిగతా 2లో..

మూడు దశాబ్దాల వెలుగొండ

## కల సాకారం

**ప్రాజెక్టు పూర్తి.. నిర్వాసితుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం**

- అర్హులైన ప్రతి నిర్వాసితుడికీ పరిహారం
- రికార్డుల్లో లోపాలున్నా ఆందోళన అవసరం లేదు
- రూ.169 కోట్ల అదనపు భారం అయినా ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం:** ప్రకాశం ఉమ్మడి జిల్లాలోని కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలనే మూడు దశాబ్దాల వెలుగొండ కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

2 పేజీలో..



# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తజనం

- పుష్పాలంకరణలతో శోభిల్లిన ఆలయ ప్రాంగణం
- వైభవంగా పవిత్రోత్సవాల రెండో రోజు వైదిక పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి :** పవిత్ర శ్రావణ పౌర్ణమి (రాఖీ పౌర్ణమి) పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులతో కొండపై రద్దీ నెలకొంది. శ్రావణ పౌర్ణమి మరియు పవిత్రోత్సవాల సందర్భంగా ప్రధాన ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల పుష్పాలు, శోభాయమానమైన విద్యుద్దీపాలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.

2 లో..



**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల తగ్గుదల కొనసాగింది. పసిడి, వెండి ధరలు మరోసారి తగ్గడంతో పండుగ సీజన్‌లో కొనుగోలుదారులకు కొంత ఊరట లభించినట్లయింది. ఈరోజు (శుక్రవారం) ఉదయం 6:30 గంటల సమయానికి

బంగారం, వెండి ధరల్లో

## కొనసాగుతున్న తగ్గుదల..

- తెలుగు రాష్ట్రాల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,49,390
- హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 2,64,900గా నమోదు
- ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 1,63,120

2 పేజీలో..

ప్రజాభూమి
శనివారం, ఆగస్టు 29, 2026


# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కలుపు మొక్కలు !

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు కొత్తేమీ కాదు.. ఇవే మొదలు కాదు..ఇవే చివరికి కూడా కావు. అధికారం ఉంటే ఒక రకమైన కొట్లాట ఉంటుంది. లేకుంటే మరో రకమైన కొట్లాట ఉంటుంది. ఇవన్నీ కూడా ఆధిపత్యపోరులో భాగమే. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరంటే ఒకరికి గిట్టదు. ప్రజల పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి డంబాచారాలు ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరు కూడా సమయం వెచ్చించి ప్రజా సమస్యలపై మాట్లాడరు. తాజా పరిణామాలను పరిశీలిస్తే...రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదన్నది ముమ్మాటికి నిజం. రేవంత్ టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అన్నదే వారు చూసారు తప్ప కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని వచ్చారన్న నిజాన్ని పట్టించుకోరు. అందుకే అడపాదడపా వారు నోరు పారేసుకుంటారు. మేమున్నామని చెప్పకునే ప్రయత్నం చేస్తుంటారు. మంత్రిగా కొండా సురేఖ పెద్దగా పొడించిందేమీ లేదు. దేవాదాయశాఖలో ఎన్ని గుళ్లుల ఉన్నాయో, ఎంతమంది పూజారులు ఉన్నారో, ఎలాంటి పూజాదిక వ్యవస్థ మనదగ్గర ఉందో ఆమెకు తెలియదు. బ్రోచర్లు విడుదల చేయడం, బోనాలెత్తడం తప్ప ఈ మూడేళ్లలో ఆమె చేసింది శూన్యం. దేవాలయాలు కునారిల్లుతున్నాయి. ధూపదీప నైవేద్యాలు అందడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల్లో ఇంచు భూమి కూడా ఆమె వెనక్కి తీసుకోలేదు. గ్రామాల్లో దేవాలయాల భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి, కొందరు ఏకంగా పట్టాలు చేసుకున్నారు. ఉమ్మడి వరగంల్ జిల్లాలోనే ఇలా వందలాది ఎకరాలు ఉంటాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట చెన్నకేశవస్వామి దేవాలయ భూములు కౌలు చేస్తున్నవారే పట్టాలు చేయించుకున్నారు. జీడికల్ భూములు, కొండాపూరం భూములు, ఇలా చెప్పకుంటూ పోతే ఊరికో చరిత్ర ఉంది. ఆమె ఏనాడూ ఈ భూముల గురించి మాట్లాడడం లేదు. అటవీ శాఖ మంత్రిగా అసలు ఒక్క మొక్కయినా నాటి పెంచారా అన్న అనుమానం కలుగుతుంది. ఎపిలో పవన్ కళ్యాణ్ సామాజిక వనాల పెంపునకు పాల్పడుతుంటే ఇక్కడ కనీసం వరమహోత్సవాలు లేవు. ఉన్నా మొక్కుబడిగా సాగుతున్నాయి. ఇవన్నీ వదిలేసి కూతురుతో సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయించి, తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడడం వారికే చెల్లింది. నిజానికి ఆమె దేవాలయాలను పట్టించుకుని, అడవులను పట్టించుకుని ఉంటే జనం ఆమె అంటే అభిమానం చూపేవారు. కానీ కూతరు రాజకీయం ముఖ్యం. రాజకీయాలు తప్ప ప్రజల సేవ ముఖ్యం కాదు. ఇక చిన్నరెడ్డి కూడా అంతే. ప్రణాళికి సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక ముఖ్యమైన సమస్యలు ఏమిటో వాటిని ఎలా పిరష్కరించారో చెప్పలేరు. రాజగోపాల రెడ్డికి మంత్రి పదవి కావాలి. ఆయన జీవిత ధ్యేయం అదే. అందుకే ఇప్పడు కాంగ్రెస్‌లో డ్రామాలు నడుస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ దశదిశా లేకుండా వ్యవహరించింది. కెసిఆర్‌ను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. అందుకే అధికారం లోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీని చూసి ఓటేయలేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల అవినీతి కార్యక్రమాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు. నిజానికి కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఎదిగిన అవకాశం ఉమ్మడి ఎపిలో ఒక్క రాజశేఖర్ రెడ్డికే సొంతం. ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేక పోయారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమని ఊరుకోక తప్పదు. ఎందుకంటే కొండాసురేఖ,చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం కాంగ్రెస్ నేతలు చేయరు. నిజంగానే

వీరిద్దరిని పీకి అవతల పడేస్తే కాంగ్రెస్‌లో చురుకు పుడుతుంది. కాంగ్రెస్ బలం పెరుగుతుంది. జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడితే ఏమయ్యింది. వీరు పోయినా ఏమీ కాదు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడింది. బిఆర్‌ఎస్‌ను మించి పాలన సాగిస్తారని అనుకుంటే మంత్రులంతా పర్సంటేజీల ఖాతాలు తెరిచారు. గ్రామస్థాయిలో అవినీతి మరింత పెరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం భరిస్తూ పోతే వీరి జాబితా పెరగడమే తప్ప తగ్గదని గురించాలి. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమ నకుండా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్ప డు మాత్రం తలలు ఎగరేస్తున్నారు. ఈ ఇద్దరు నేతు ఏ పార్టీలోకైనా వెళ్లి రాగలరని ఇప్పటికే రుజువ య్యింది. బిఆర్‌ఎస్ పాలనను నిలదీస్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించడం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారే తప్ప కాంగ్రెస్‌పైనో లేదా రాహుల్‌పైనో ప్రేమతో కాదు.

## పనితీరే ప్రామాణికం...

నియోజకవర్గాల విజన్ ప్లానులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్లు, స్వర్ణ కార్యాలయాల సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని... ఆ మేరకు వీళ్లంతా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం... ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. స్థానికంగా ఉండే వనరుల లభ్యతను ఆధారంగా చేసుకుని ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నియోజక వర్గాల విజన్ ను అందించామని, ఆయా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు డేటా లేక్ సిద్ధం చేశామని... అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించుకోవడంతోపాటు.. పూర్తి స్థాయిలో టెక్నాలజీని వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. నియోజకవర్గాల యాక్షన్ ప్లాన్ అమలుపై ఎమ్మెల్యేలు ఎప్పటి కప్పుడు సమీక్షలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. క్షేత్ర స్థాయిలో సమీక్షలు మొక్కుబడిగా కాకుండా, ప్రజలకు పూర్తిగా జవాబుదారీగా ఉండేలా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులకు కేవలం నగదు సాయం అందించడమే కాకుండా, వారిని ఆర్థికంగా నిలబెట్టి సాధికారత వైపు నడిపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి-సంక్షేమం చేపడుతోందని..వాటిని ప్రజలకు వివరించే బాధ్యతను ప్రజా ప్రతినిధులే తీసుకోవాలని అన్నారు. పీ4 ప్రాజెక్టు ద్వారా పేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలనకు పారిశ్రామికవేత్తలను సైతం ప్రోత్సహిస్తూ, సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గాల్లోనూ తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అలాగే అనుమతులు పొందుతున్న పరిశ్రమలు ఆయా జిల్లాల్లో, నియోజకవర్గాల్లో గ్రౌండ్ అయ్యే విధంగా ప్రజా ప్రతినిధులు, క్షేత్ర స్థాయి అధికారులు..సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగుల సామర్థ్యం పెరిగేలా ఇప్పటికే 1.50 కోట్ల ఆన్లైన్ కోర్సులు కూడా పూర్తి చేసుకున్నారని సీఎం తెలిపారు. నియోజకవర్గాల విజన్ ప్లాన్ యూనిట్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని సీఎం అన్నారు.

**వినూత్నంగా ఆలోచించాలి..మెరుగైన సేవలు అందించాలి**

ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్ధవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాల్లోనూ, అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ప్రజలను భాగస్వాములను చేసినప్పుడే అద్భుత ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల కలల సాకారంగా చేపట్టిన భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు పేరుతో కార్యక్రమం నిర్వహిస్తే.. ప్రజలే స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ప్రచారం చేపట్టారని గుర్తు చేశారు. అదే విధంగా యువతకు, నిరుద్యోగులకు మేలు చేసేలా చేపట్టిన మెగా డీఎస్సీ ప్రక్రియకు అనేక అడ్డంకులు కల్పించే ప్రయత్నం జరిగినా

సమర్ధవంతంగా నిర్వహించి రిక్రూట్మెంట్ పూర్తి చేశామన్నారు. పారదర్శకంగా చేపట్టిన మెగా డీఎస్సీపై విమర్శలు చేస్తుంటే టీచర్లే స్వయంగా ఉద్యమించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలను మెప్పించగలిగితే... ప్రజల నుంచి సహకారం కూడా అదే స్థాయిలో ఉంటుందని సీఎం చెప్పారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్ డిపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల వెలుగొండ కల సాకారం

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన భూములు, ఆస్తులు, స్వగ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని మంత్రి గుర్తుచేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 ఆగస్టు నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ముఖ్యమంత్రి నిర్దేశించారని తెలిపారు.

**రెండేళ్లలో రూ.2,250 కోట్లకు పైగా వ్యయం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టు పనుల కోసం సుమారు రూ.2,250 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే సమయానికి వెలుగొండ హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన వింగ్స్, వాల్స్ పనులు పూర్తికాని పరిస్థితి ఉండేదని చెప్పారు. 2025 మేలో పనులు ప్రారంభించి, 2026 మే నాటికి హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన వింగ్స్, వాల్స్ పనులను పూర్తి చేసినట్లు వివరించారు. టన్నెల్-1 కు సంబంధించి సుమారు 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు, టన్నెల్-2కు సంబంధించి సుమారు 4,990 మీటర్ల బెంచింగ్ పనులు, 6,990 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**ఫీడర్ కెనాల్ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం :** వెలుగొండ ప్రాజెక్టులో కీలకమైన 11,000 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన ఫీడర్ కెనాల్ పనులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి తెలిపారు. ఈ పనులకు సుమారు రూ.5,460 కోట్ల నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేసినట్లు చెప్పారు.

ఫీడర్ కెనాల్‌లో భాగంగా 5.3 కిలోమీటర్ల పీసీ వాల్ నిర్మాణం, 11 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. ప్రాజెక్టు డిజైన్‌లోని కీలక పనులను దశలవారీగా పూర్తి చేస్తూ వెలుగొండ ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**40 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల చెల్లింపులు :** ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో, ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితుల సంక్షేమం కూడా ప్రభుత్వానికి అంతే ముఖ్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు సుమారు రూ.900 కోట్లు చెల్లించాల్సి ఉండగా, గత ఐదేళ్లలో వారికి ఎలాంటి చెల్లింపులు జరగలేదని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేవలం 40 రోజుల్లో మూడు విడతల్లో సుమారు రూ.768 కోట్లను నిర్వాసితులకు చెల్లించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాలకు 11 కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లా స్థాయి అధికారులు, జలవనరుల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో నిర్వాసితుల గ్రీవెన్స్‌లను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**రికార్డుల్లో లోపాలున్నా ఆందోళన అవసరం లేదు, సరిచేస్తాం :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములను, ఆస్తులను త్యాగం చేసిన ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.సామాజిక, ఆర్థిక సర్వేలో పేరు లేకపోయినా, గెజిట్‌లో నమోదు కాకపోయినా, కొత్త ఇల్లు ఉన్నా లేకపోయినా, పేర్లలో తేడాలు ఉన్నా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. రికార్డుల్లో ఉన్న లోపాలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హత ఉన్న ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పరిహారం అందకుండా మిగిలిపోయిన వారితో పాటు, నిబంధనల ప్రకారం అర్హత సాధించలేదని నమోదైనప్పటికీ వాస్తవంగా అర్హులైన నిర్వాసితులను కూడా గుర్తించి వారికి పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

**రూ.169 కోట్ల అదనపు భారం అయినా వెనుకడుగు వేయం :** అర్హులైన ప్రతి నిర్వాసితుడికి పరిహారం అందించే క్రమంలో ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.169 కోట్ల ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ఆ భారాన్ని లెక్కచేయకుండా ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేయాలనే మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు.ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రైతులు, ప్రజలకు ప్రయోజనం కల్పించడం ఎంత ముఖ్యమో, ఆ ప్రాజెక్టుల కోసం తమ భూములు, ఆస్తులు, స్వగ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితుల జీవితాల్లో వెలుగు నింపడం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

**నిర్వాసితుల త్యాగానికి ప్రభుత్వం రుణపడి ఉంది :** వెలుగొండ జలాలతో లబ్ధి పొందే రైతులు, ప్రజల కంటే కూడా ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులు ఒక మెట్టు పైన ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి తెలిపారు.నిర్వాసితులకు ప్రభుత్వం ఎంత చేసినా వారి త్యాగానికి రుణం తీర్చుకోలేమని, వారి పట్ల కృతజ్ఞతా భావంతో వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. వెలుగొండ జలాలతో రైతులు, ప్రజలు, ఫ్లోరైడ్, కరువు ప్రభావిత ప్రాంతాల ప్రజల కళ్లల్లో కనిపించే ఆనందమే నిర్వాసితుల కళ్లల్లో కూడా కనిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీటి భద్రత కల్పించడంతో పాటు, ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ప్రతి నిర్వాసిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ..

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతోంది.

క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ సిబ్బంది నిరంతరాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఇక నిన్న (గురువారం) మొత్తం 66,437 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 26,771 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ద్వారా రూ.4.45 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## 538కి చేరిన మృతులు..

టిబెట్ వైపున ఉన్న ఆనకట్ట ఒకటి మరోసారి తెగిపోయిందన్న సమాచారంతో అప్రమత్తమైనట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. గిరోంగ్ సరిహద్దు కేంద్రానికి ఎగువన ఉన్న ఆనకట్ట వలన ఏర్పాటిన సరస్సులో నీటి ప్రవాహం పెరిగిందని చైనా మీడియా కూడా హెచ్చరించింది. దేశంలో వచ్చిన భారీ వరదల నేపథ్యంలో.. ఒక నెల జీతాన్ని ప్రధాని విపత్తు సహాయ నిధికి అందించనున్నట్లు నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన మంత్రివర్గం ప్రకటించింది. సహాయక చర్యలు కోసం ఇతర దేశాల సాయం అవసరం లేదని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్..

రంగరాయుడు చెరువు వద్ద రూ.424.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను పునర్వ్యవస్థీకరిస్తారు. మొత్తం 605.30 కిలోమీటర్ల పొడవున కొత్త పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించి, 51,340 గృహాలకు నేరుగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా నగరంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందనుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా ఈ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం నిర్ణీత సమయాల్లో కాకుండా 24 గంటలూ నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు సమర్థంగా నెరవేర్చాలి

2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తజనం

దేవస్థానంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలలో భాగంగా రెండో రోజు ఆలయ వైదిక కమిటీ, ప్రధాన అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యాగశాలలో హోమాలు, మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు మరియు శాస్త్రోక్త నివేదనలు జరిగాయి. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ స్వయంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. కొండపై ఉన్న శివాలయం, ఉపాలయాలను సందర్శించి అక్కడ భక్తులకు కల్పిస్తున్న దర్శన సదుపాయాలు, క్యూ లైన్లను పరిశీలించారు. భక్తులకు మంచి నీరు సౌకర్యం, బ్యాటరీ వాహనాల ఏర్పాటు, పార్కింగ్ తదితర విషయాలు స్వయంగా పరిశీలన చేశారు. ఘాట్ రోడ్డు మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు మరియు కొండ దిగువన దుర్గా ఘాట్ వద్ద భక్తుల స్నానాలు, క్లోక్ రూమ్ సేవలపై ఆరా తీశారు. దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు తాగునీరు, పారిశుద్ధ్యం పర్యవేక్షించాలని మరియు సేవా దృక్పథంతో వ్యవహరించాలని సంబంధిత విభాగాల అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్క భక్తుడికి ఆలయ సిబ్బంది ఉచితంగా ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా అన్నప్రసాదశాలలో భక్తులకు నిరంతరాయంగా రుచికరమైన, పరిశుభ్రమైన తాజా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఎండ వేడిమి ప్రభావం లేకుండా పందిళ్లు, క్యూ లైన్ల నిర్వహణ పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఇంజనీరింగ్, సెక్యూరిటీ అధికారులు మరియు పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.



## స్వార్థం, అధికార దాహం కోసం ఎవరినైనా బలిచేసే వ్యక్తి జగన్

గతంలో ఓబుళాపురం మైనింగ్ కేసులో జగన్ అక్రమ వ్యవహారాల వల్ల మహిళా ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి జైలు జీవితం తప్పలేదని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. అధికారాన్ని వాడుకుని ఎంతటివారితోనైనా అనైతిక పనులు చేయించగల నైజం మాజీ సీఎంది అని మంత్రి ధ్వజమెత్తారు. సొంత రాజకీయ లబ్ధి కోసం అమాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన తీరుకు నటి జత్వానీ ఉదంతమే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షల్లో ఊహించని రీతిలో భారీ అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు హయాంలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి వ్యవస్థలను దిగజార్చారని, జగన్ కనుసన్నల్లోనే అధికారులను పావులుగా వాడుకుని ఏపీపీఎస్సీలో కుంభకోణానికి పాల్పడ్డారని అన్నారు. విశాల్ గున్ని, కాంతి రాణా వంటి పోలీసు అధికారులను తన స్వార్థానికి వాడుకుని వారిని బలిపశువులను చేశారని విమర్శించారు.జగన్ రెడ్డి దోపిడీ రాజకీయాలకు లోబడి పనిచేసిన పలువురు అధికారులు, నాయకులు తమ కెరీర్‌లను నాశనం చేసుకున్నారని మంత్రి పార్థసారథి వ్యాఖ్యానించారు. ఇండియా సిమెంట్స్ అధినేత ఎన్. శ్రీనివాసన్ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా వివాదాల్లోకి లాగి చిక్కుల్లో పడేశారని, వైసీపీ దోపిడీకి సహకరించి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు జైలు జీవితాన్ని అనుభవించాల్సి వచ్చిందని గుర్తుచేశారు. జగన్ మాట విని తప్పుడు పనులు చేసిన అధికారులు, నాయకులు చివరకు తీవ్ర విమర్శలు, అవమానాల పాలయ్యారని తెలిపారు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి అనేక మంది జీవితాలను నాశనం చేసిన జగన్ వైఖరిని ప్రజలంతా గమనించాలని చెప్పారు.

## రష్యాను బెదిరించిన అమెరికా ?

ఉంటాయని రష్యాను హెచ్చరించేందుకు సిఐఎ డైరెక్టర్ పర్యటించారని అమెరికా మీడియా బుధవారం నివేదించింది. నాటో కూటమిలోని కొన్ని సభ్య దేశాలపై రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేస్తున్న నేపథ్యంలో జాన్ రాట్ క్లిఫ్ పర్యటన జరిగిందని మీడియా తన కథనాల్లో తెలిపాయి. రాట్ క్లిఫ్ మాస్కో పర్యటన సాధారణ విషయమేనని అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించిన అనంతరం ఇలాంటి కథనాలు రావడం విశేషం. అయితే, ఉక్రెయిన్తో రష్యా యుద్ధం ప్రారంభమైన తరువాత సిఐఎ డైరెక్టర్ ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2021లో సిఐఎ డైరెక్టర్ రష్యాలో పర్యటించారు.

# రెండు రోజుల నష్టాలకు బ్రేక్..

సెన్సెక్స్ 0.43 శాతం, నిఫ్టీ 0.35 శాతం చొప్పున పుంజుకున్నాయి.మార్కెట్ రికవరీలో ఐటీ షేర్లు కీలకంగా నిలిచాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ నిఫ్టీలో ప్రధాన లాభాల్లో ఉన్నాయి. నిఫ్టీ ఐటీ సూచీ శుక్రవారం అత్యుత్తమ పనితీరు కనబరిచిన రంగంగా నిలిచింది. ఫార్మా, మెటల్ షేర్లు కూడా మార్కెట్‌కు అండగా నిలిచాయి.మరోవైపు నిఫ్టీ కెమికల్ సూచీ వెనుకబడింది. దీంతో మార్కెట్ లాభాలు కొంత పరిమితమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.05 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.20 శాతం చొప్పున పెరిగాయి.ఎన్విడియా బలమైన ఆర్థిక ఫలితాలు, సానుకూల అంచనాలు ఐటీ



షేర్లకు మద్దతుగా నిలిచాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. కృత్రిమ మేధ ఆధారిత పెట్టుబడులు కొనసాగుతాయన్న అంచనాలు ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం చూపాయని పేర్కొన్నారు. దేశీయంగా నగదు లభ్యత మార్కెట్‌కు స్థిరత్వం ఇస్తున్నా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అధిక ముడిచమురు ధరలు ఆందోళన కలిగిస్తున్నాయని నిపుణులు చెప్పారు. రానున్న సెషన్లలో ఈ అంశాలు కీలకంగా మారనున్నాయని తెలిపారు. శుక్రవారం వచ్చిన రికవరీ పుంజుకోవడానికి సంకేతమా? లేక ఐటీ ఆధారిత తాత్కాలిక పెరుగుదలేనా? అనేది చూడాల్సి ఉందన్నారు.

## బంగారం, వెండి ధరల్లో కొనసాగుతున్న తగ్గుదల..

దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలు ఈ విధంగా ఉన్నాయి.హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,62,970గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,49,390 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, 18 క్యారెట్ల పసిడి ధర రూ. 1,22,230గా నమోదైంది. ఇక కిలో వెండి విషయానికి వస్తే, తెలుగు రాష్ట్రాల్లో దీని ధర రూ. 2,64,900గా ఉందో.శంలోని ఇతర ప్రధాన నగరాలను పరిశీలిస్తే, ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,63,120గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ. 1,49,540గా నమోదైంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,62,970 వద్ద, 22 క్యారెట్ల బంగారం రూ. 1,49,390 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ రెండు నగరాల్లో కిలో వెండి ధర రూ. 2,59,900 వద్ద కొనసాగుతోంది. బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. కాబట్టి, వినియోగదారులు కొనుగోలు చేసే ముందు స్థానిక నగల దుకాణాల్లో తాజా ధరలను ఒకసారి సరిచూసుకోవడం ఉత్తమం.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శనివారం, ఆగష్టు 29, 2026



# ప్రజా అర్జీలకు సత్వర,నాణ్యమైన పరిష్కారం



**అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట, ప్రజాభూమి

నియోజకవర్గ స్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిం చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం -నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో జగ్గయ్యపేట ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సేవలకు సంబంధించి 115, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 25, పట్టణ పరిపాలనకు సంబంధించి 18, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖకు 4, గ్రామీణ నీటి సరఫరాకు 4, వైద్య ఆరోగ్య శాఖకు 2, రహదారులు-భవనాల శాఖకు 1, వ్యవ సాయ శాఖకు 1 అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా జాయిం ట్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలకు క్షేత్రస్థాయి పరిశీలన అవసరమైతే వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ప్రతి అర్జీకి సంబంధించిన వివరాలను పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడంతో పాటు సంబంధిత అర్జీదారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగో పాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని పరిష్కరించేందుకు "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు" కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంద ని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలుగుతోందన్నారు. ప్రజలకు అందుబా టులో ఉండే పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి

**సంక్షేమానికి ప్రజల మద్దతు గోపు సత్యనారాయణ**

**చిన ఓగిరాల గ్రామంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం**

**హామీల అమలే లక్ష్యంగా చంద్రబాబు పాలన: జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు రూరల్ మండలం చిన ఓగిరాల గ్రామంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు ఓగిరాల నాగభూషణం అధ్యక్షతన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం అనే లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సూపర్-6 పథకాల ద్వారా ప్రయోజనం అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు బలపరచాలని, తద్వారా గ్రామాల అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రగతికి మరింత దోహదపడినవారవుతారని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు వెనిగళ్ళ కుటుంబరావు, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్, పాలడుగు మల్లి, యార్లగడ్డ సాయి, గ్రామ ప్రధాన కార్యదర్శి చేగొండి శివరామకృష్ణ, రైతు నాయకులు కంచర్ల కోటేశ్వరరావు, వల్లభ నే ని చినబాబు, మంచిగంటి రమేష్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తుమ్మలచర్ల హరీష్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అశ్విన్, రాంబాబు, వంపుగాని రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం పాఠశాలల్లో డీఈఓ యు.వి. సుబ్బారావు ఆకస్మిక తనిఖీ

**SLAS పరీక్షలు, విద్యార్థుల అభ్యసన స్థాయిల పరిశీలన**

**మధ్యాహ్న భోజనం రుచి చూసి, నాణ్యతపై ఆరా**

**'మిషన్ మార్చి–2027' లక్ష్య సాధనకు ఉపాధ్యాయులకు దిశానిర్దేశం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం మండల పరిధిలోని ఎల్ఏజీజీ (LAGG) హైస్కూల్, ప్రైమరీ స్కూల్ మరియు ప్రభుత్వ రామ్‌జీ హైస్కూళ్లను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) యు.వి. సుబ్బారావు ఆకస్మికంగా సందర్శించారు. State Learning Achievement Survey (SLAS) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరియు పాఠశాలల్లోని సౌకర్యాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.పరీక్షల పరిశీలన & పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి: ఎల్ఏజీజీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ మరియు రామ్‌జీ హైస్కూళ్లలోని 5వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న అభ్యసన స్థాయి పరీక్షలను డీఈఓ తనిఖీ చేశారు.నోట్‌బుక్ కరెక్షన్స్ & సబ్జెక్ట్ నాలెడ్జ్: రామ్‌జీ హైస్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, జీవశాస్త్రం (Biology), తెలుగు పాఠ్యాంశాలపై ప్రశ్నించి వారి అభ్యసన స్థాయిని పరీక్షించారు. విద్యార్థుల నోట్‌బుక్ కరెక్షన్స్ పరిశీలించి, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన:రామ్‌జీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, వంటగది పరిశుభ్రత మరియు ఆహార తయారీ విధానాన్ని డీఈఓ స్వయంగా పరిశీలించారు. అనంతరం భోజనాన్ని రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ పరిశుభ్రమైన, నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.'మిషన్ మార్చి–2027'పై ఉపాధ్యాయులకు దిశానిర్దేశం:పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు:100% హాజరు: పాఠశాలల్లో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 100 శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి.పదో తరగతి కార్యాచరణ: 10వ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి.మిషన్ మార్చి–2027: 'మిషన్ మార్చి–2027' లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమయానికి సిలబస్ పూర్తి చేయడం, అన్ని సబ్జెక్టుల నోట్‌బుక్ కరెక్షన్స్, క్రమం తప్పకుండా రివిజన్ నిర్వహించడం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ: చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను డీఈఓ ఆదేశించారు.

# గుడ్లవల్లేరు మండలంలో రూ.74 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**విన్నకోటలో రెండు కీలక రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తున్నాం:ఎమ్మెల్యే రాము**

గుడివాడ/ప్రజాభూమి ప్రతినిధి

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జోరుగా కొనసా గుతున్నాయి. గుడ్లవల్లేరు మండలంలో సాస్కి నిధులతో చేపట్టనున్న రూ.74 లక్షల విలువైన రెండు రోడ్ల అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకారం చుట్టారు. విన్నకోట గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. విన్నకోట గ్రామంలో సాస్కి నిధులతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.విన్నకోట విలేజ్ రోడ్డు నుంచి సుబ్బి చెరువు రోడ్డు వరకు రూ.9 లక్షలతో, విన్నకోట ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కట్టమని చెరువు–చింతలకుంట రోడ్డు వరకు రూ.65 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమాల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రా వు, వల్లభనేని రంగబాబు, కొండలమ్మ గుడి ఛైర్మన్ ఈడే మోహన్,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, వెనిగళ్ళ నాగేశ్వరరావు,జగన్మోహన్రావు,కొడాలి రామరాజు వల్లభనేని నవాబు,DC



ఆంజనేయులు,jsp పేర్ని జగన్,అబ్దుల్ సత్తార్, పెద్దిబోయిన రాజు, పామర్తి సత్తిబాబు, చింతలకుంట నాయకులు పార్టీ అధ్యక్షులు బెజవాడ వెంక య్య, ఈడే చంద్రశేఖర్, శ్రీనివాసరావు, బెజవాడ సూర్యచంద్రరావు, అబ్దుల్ కరీం, మహబూబ్, మోమిన్, మోహన్ రావు, పడమటి సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు పంచాయతీరాజ్ DE రవి, AE పృథ్వి, విన్నకోట నాయకులు పెనుమాల కాంతా రావు, కూనపురెడ్డి వెంకట కృష్ణయ్య ,పేర్ని ఏసు కుమార్,శా యన సుధాకర్,సూరిశెట్టి రాజబాబు,పేర్ని వెంకటేశ్వర రావు,శ్రావణం జగన్నాథరావు,చెత్త జల్లు మురళీకృష్ణ,రాజు కూటమి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు భద్రపరచిన గోదాము, వాటి సీళ్లు, సెక్యూరిటీ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి రిజి స్టర్ లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచిం చారు. డిప్యూటీ సీఈవో, స్టేట్ ఈవీఎం నోడల్ ఆఫీసర్ ఎస్ ఆంజ నేయులు, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా రెవెన్యూ అధికారి కే శ్రీధర్ రెడ్డి, ఎన్నికల విభా గం సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పి జి ఆర్ ఎస్ లో వినతి



జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జాయింట్ కలె క్టర్ ఇలాకియా , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘు వేం ద్ర లకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జాతీ య కార్య వర్గ సభ్యుడు ముత్యాల సైదేశ్వర రావు, జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అల్లి రవిచంద్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ఇళ్ల స్థలాల కు సంబంధించిన భూమి విషయమై అర్జీని అందజేసి జాయింట్ కలెక్టర్ తో ఎమ్మెల్యేతో మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి విలేకరులకు ఇళ్ల స్థలాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా

**క్షణికావేశంలో చేసే నేరాలు జీవితాలను జైలుపాలు చేస్తాయి: కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

స్థల వివాదంలో బాబాయిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000/- జరిమానా విధించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేసరపల్లి గ్రామానికి చెందిన ఈర్ల వీరాంజనేయులుకు తన బాబాయితో స్థల వివాదం ఉంది. ఈ క్రమంలో 2020లో జక్కులనెక్కలం గ్రామంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, క్షణికావేశంలో వీరాంజనేయులు తన బాబాయిపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు Cr.No.444/ 2020 U/s 307, 447 IPC కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తయ్యాక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.సాక్ష్యాధారాలు, వాదనలు పరిశీలించిన కోర్టు నిందితుడికి శిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో ప్రభుత్వం తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. జ్ఞానాంబికను, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులను, న్యాయస్థాన ప్రక్రియలో సహకరించిన సిబ్బందిని కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు అభినందించారు.సంయమనం పాటించాలి: ఎస్పీ విజ్ఞప్తి"క్షణికావేశంలో తీసుకునే ఒక్క తప్పుడు నిర్ణయం జీవితాంతం బాధపడేలా చేస్తుంది. ఆస్తి, కుటుంబ వివాదాలు ఉన్నప్పుడు హింసకు దారితీయకుండా సంయమనం పాటించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడితే సమస్యలు తీరకపోగా జీవితాలు నాశనమవుతాయి. వివాదాలను శాంతియుత మార్గాల్లో లేదా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి" అని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తేనె కన్నా తీయనైనది మన మాతృభాష

**తెలుగువెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'తెలుగు భాషా దినోత్సవం'**

**ముగ్గురు విద్యార్థినులకు 100కి 99 మార్కులు రావడం గర్వకారణం :హెచ్ఎం ఇందిరాదేవి**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

అక్షరం లేకపోతే వెలుగు లేనట్టే.. అక్షరం లేకపోతే బతుకు మెరుగు కానట్టే అని రుస్తుంబాద పార్కు నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ ఇందిరాదేవి అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు ఆధ్వర్యంలో "తెలుగు వినండి.. తెలుగులో మాట్లాడండి.. తెలుగు చదవండి.. తెలుగులో రాయండి" అనే సందేశంతో రూపొందించిన కరపత్రాలను ఉపాధ్యా యులు, విద్యార్థినుల చేతుల మీదుగా ఆవిష్కరించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి మాట్లాడుతూ.. తెలుగు భాష కమ్మని భాష, అమ్మ భాష, మన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. మన భాషను మనమే ప్రేమించాలని పిలుపునిచ్చారు. గత పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు తెలుగు సబ్జెక్టులో 100 మార్కులకుగాను 99 మార్కులు సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని గుర్తుచేశారు.వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు మాట్లాడుతూ.. మాతృభాషే మన ఆత్మ అని, విద్యార్థి దశ నుంచే మాతృభాషను ప్రేమించడం అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల నుంచి పరిపాలనా వ్యవస్థ, న్యాయస్థానాల వరకు ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా తెలుగుకు ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. తెలుగును కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా, జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. మాధవి, ఎం. సరోజినీ, పి. అమ్మాజీ, కె. రాగసుత, వెలుగు ఫౌండేషన్ సభ్యులు మరియు విద్యార్థినులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 29 ఆగస్టు 2026

## ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పాలన

ర్యాలీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – సంక్షేమం – అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్, సాగునీటి వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటి పర్యటనలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ప్రజలతో మమేకమై గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుండుగూడెంలో గ్రామసభ నిర్వహించిన అధికారులు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

విఆర్ పురం మండలం గుండుగూడెం గ్రామంలో పోలవరం ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులు తిమ్మాపురంలో పునవాసం కల్పించాలని, అక్కడే భూమికి బదులు భూమి ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు వలన తాము సర్వం కోల్పోతున్నామని కావున నిర్వాసితులు కోరుకున్న చోటే పునావాసం కల్పించాలని మాజీ సర్పంచ్ పిట్టా రామారావు కోరారు. తిమ్మాపురంలో భౌగోళిక అంశాలు నివాసయోగ్యంగా ఉంటుందని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షుడు కోటం జయరాజు,పాయం సత్యనారాయణ,సోడే రామారావు, సవలం దుర్గాప్రసాద్, ఊయిక లక్ష్మణరావు, కుంజా రామారావు, కట్టి రామారావు, మడివి బాలరాజు, సోడే విజయ్, కోటం వెంకటేష్, కొర్రి సత్యనారాయణ, సోడే వెంకమ్మ, పాయం పాపమ్మ, కోడి భూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో రేషన్ డీలర్లకు ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సెప్టెంబరు నుంచి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయనున్న 10 శాతం బ్రోకెన్ నరైస్ బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ విధానం వల్ల రేషన్ డీలర్లపై అదనపు పని భారం, సాంకేతిక సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని తాళ్లపూడి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు సి. హెచ్. చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి బులస్వామి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ నుంచి రేషన్ షాపుకు వచ్చే ప్రతి బస్తాను స్కాన్ చేసి స్టాక్‌లో నమోదు చేయడంతో పాటు, పంపిణీ సమయంలోనూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఈ-పోస్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపింది. పలువురు డీలర్ల వద్ద ఆండ్రాయిడ్ మొబైళ్లు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారుతుందని పేర్కొంది.స్టాక్ పాయింట్లలో జరుగుతున్న తరుగు, అవకతవకల కారణంగా ఇప్పటికే ప్రతి నెలా ఒక్కో డీలర్‌కు 100 నుంచి 300 కిలోల వరకు నష్టం జరుగుతోందని సంఘం ఆరోపించింది. ఈ సమస్యను పరిష్కరించకుండా క్యూఆర్ కోడ్ విధానం ద్వారా డీలర్లనే బాధ్యులను చేయడం సరికాదని పేర్కొంది.నూతన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని పునఃసమీక్షించి అమలును నిలిపివేయాలని రాష్ట్రంలోని 29,796 మంది రేషన్ డీలర్ల తరపున రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

## కృష్ణబాబు విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



కొవ్వూరు ఫోర్త్ బ్రిడ్జ్ కూడలిలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు కృష్ణబాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షుడు సిద్దా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి కృష్ణబాబు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన సేవలకు గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.కృష్ణబాబు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభిమానులంతా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దా దుర్గారావు పిలుపునిచ్చారు.

### దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో

## వెల్లివిరిసిన రాఖీ పండగ ఆనందాలు

ఏలూరు

దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో రాఖీ పండగ వేడుకలు ఆత్మీయంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. నియోజకవర్గంలోని కూటమి పార్టీల మహిళా నాయకులు, అక్కచెల్లెమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేను తమ ఆత్మీయ అన్నయ్యగా భావిస్తూ రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సంక్షేమం, భద్రత, అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలుస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.రాఖీ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఆప్యాయంగా పలకరిస్తూ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు పండగ కానుకలు అందజేశారు. అనంతరం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అడిగి తెలుసుకున్నారు.మహిళలు ప్రస్తావించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.మహిళలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తమను ఆప్యాయంగా పలకరించి, సమస్యలను అడిగి తెలుసుకోవడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో జరిగిన రాఖీ వేడుకలు అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచాయి.



### ఒకటి ఒకటి 2026 నాటి ఓటర్ జాబితా ప్రకారం పంచాయతీ ఎన్నికలు...?

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం..

మండలంలోని పంచాయతీ ఎన్నికలు ప్రక్రియ మొదలవుతున్న సందర్భంగా ఓటర్ జాబితాను విడుదల చేసిన మండల పరిషత్ కార్యాలయం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ జగన్నాధ రావు మాట్లా డుతూ ప్రస్తుతం పంచాయితీ ఎన్నికలు వస్తున్న సందర్భంగా ఒకటి ఒకటి 2026 నాటికి ఎన్ని కల ఓటర్ జాబితా లెక్కల ప్రకారం మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పుడు జరుగుతున్న సర్ ఓటర్ జాబితా మాకు అధికార పూరకంగా అందలేదని కావున ఒకటి ఒకటి 2020 నాటి వరకు ఉన్న వాటర్ జాబితా ప్రకారమే ఎన్నికలకు సిద్ధమవుతున్నామని అందులో ఏమైనా పొరపాటులు ఉంటే సంబంధిత పంచాయతీ కార్యాలయానికి సచివాలయానికి వెళ్లి మీ వివరాలు గురించి అడిగి తెలుసుకోండి అని వారు తెలియజేసారు.

## పాడైన రోడ్లు మరమ్మత్తులు చేయరు

- పరిహారాలు అందించరు. మాకే ఏమిటి ఈ దుస్థితి?
- ప్రశ్నిస్తున్న పాతపూచిరాల గ్రామస్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.

మండల కేంద్రమైన వేలేరుపాడు కి రెండు కిలోమీటర్ల దూరంలో గల పాత పూచిరాల గ్రామం వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని, వరదలు, వాగులు వస్తే ముందుగా ముంపుకు గురి అయ్యేది తమ గ్రామ మే అని, ఇన్ని రకాల ఇబ్బందులు పడుతున్న తమ గ్రామం అంటే పాలకులుకు గాని అధికారులకు గాని కనీసం పట్టకపోవడం ఏమిటని ఆ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.? ఇశీదుకు కు సంబంధించి వివరాల్లోకి వెళితే పోలవరం నియోజకవర్గ పరిధిలోని వేలేరుపాడు మండలంలో పాత పూచిరాల అనే గ్రామం ఉంది, ఈ గ్రామం మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల లోనే ఉంది అయితే ఈ గ్రామం గురించి కనీసం పట్టించుకునే నాధుడు లేక గుంతల మయంగా మారిన రహదారులు వీధి లైట్లు వెలగకపోవడం మంచినీటి సౌకర్యం అంతంతమాత్రంగా ఉండటం పెద్ద వాగు పడిన గోదావరి వరద ఏమాత్రం వచ్చిన ముం



దుగా ఈ గ్రామమే ఖాళీ చేసి మేరక ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుంది ఇటువంటి ఈ గ్రామానికి రహదారి సౌకర్యం బాగు చేసే నాయకుడు లేక బురదలోనే నే నాన్న అవస్థలు పడుతూ మండల కేంద్రానికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ విధంగా గ్రామం నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, కూలి పనికి వెళ్లే కూలీలు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పడరాని పాట్లు పడుతున్నామని వాపోవటం జరుగుతుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా కక్ష కట్టినట్లు తమ గ్రామానికి ఈ శిక్ష ఎందుకు వేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.? వరదలకు ముందు మునిగే తమ గ్రామం అధికారులు దృష్టిలో లేకపోవడంతో 41 కాంటూరు పరిధిలో చేర్చలేదని వాపోతున్నారు. తమ గ్రామం కంటే ఎంతో మేరకలో ఉన్న గ్రామాలన్నిటిని 41 కంటూరిలో చేర్చి ఆర్ అండ్ ఆర్ పరిహారాలు అందించటం పునరావాసాల్లో గృహాలు చూపించడం జరిగిందని, తమ గ్రామం ఏమి పాపం చేసుకుందో! ఇటు ముంపుకి గురవుతున్నాము, అభివృద్ధికి నోతుకోలేకపోతున్నాము, అష్ట కష్టాలు పడాల్సిన దుస్థితి మాకే దాపరించిందని దీనావేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని పార్టీల్లో మా ఊరి నుంచే ప్రజాప్రతినిధులు ఎన్నికవుతారు. అయినా మాకు తిప్పలు తప్పడం లేదు. రేపాకగొమ్ము గ్రామపంచాయతీకి పలుమార్లు సర్పంచ్ అయింది మా గ్రామం నుంచే , ప్రస్తుత జడ్పిటిసి గా కొనసాగుతున్నది మా గ్రామం నుంచే! రాజకీయ పరంగా అభ్యర్థులు ఎంపిక అయితే మా గ్రామం గుర్తొస్తుంది, కానీ అభివృద్ధి పరంగా ఎందుకు కనిపించటం లేదన్న ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు. గతంలోనూ ప్రస్తుతం ఎమ్మెల్యేలు తమ గ్రామానికి వచ్చినప్పుడల్లా



పంచాయితీరాజ్ శాఖ ద్వారా రహదారుల అభివృద్ధి చేస్తాం, శాశ్వత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తాం, 41 కాంటూరిలో కలిపి పరిహారాలు అందిస్తాం, అని హామీలు గుప్పించడమే తప్ప ఒక్కరు చేసింది లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తమ గ్రామానికి మోక్షం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మొరపెట్టుకుంటున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు కఠినం

- కుటుంబానికి ధైర్యంగా ఉండండి.
- వేదనలు మిగిల్చవద్దు
- ఎస్సై నవీన్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.

ప్రతి ఒక్కరూ వారి వారి నడవడిక ద్వారా కుటుంబాలకు ధైర్యంగా ఉండాలి తప్ప మనోవేదన మిగిల్చకూడదని, వేలేరుపాడు ఎస్సై నవీన్ కుమార్ ప్రతినిత్యం పదేపదే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులకు, యువతకు, ఆటో డ్రైవర్లకు హితబోధ చేస్తూనే ఉన్నారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా ఎంతో మందిలో మార్పు వచ్చిందన్నది ప్రస్తుత పరిస్థితులను బట్టి అర్థమవుతున్నది. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలు మద్యం, గంజాయి, గుట్కా, కైని, జూదం వంటి వ్యసనాలకు బానిస అయితే మీ జీవితాలు ఆగము అవుతాయని, అదే విధంగా కుటుంబాలలో



మనోవ్యాద న మిగులుతుందని ఎస్సై నవీన్ కుమార్ పలు కార్యక్రమాలలో పేర్కొంటున్నారు.

ఇందులో భాగంగా ఇప్పటికే పలు గ్రామాలలో నాటు సారా తయారీ విక్రయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నియంత్రించే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే గురువారం మేడేపల్లి గ్రామంలో ఓ మహిళ విక్రయానికి సిద్ధంగా ఉంచిన 15 లీటర్ల సారా అని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నాటు సారా తయారీ విక్రయాలు చట్టపరంగా నేరమైన చర్యలని దీనితో కేసులు బారిన పడి జైలు పాలు కావాల్సి వస్తుందని దానివలన కుటుంబీకులు పలు రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించవద్దని తెలిసి తెలవక ఎవరైనా తయారీ విక్రయాలు చేస్తే పోలీసు కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇదే కాక ఇతర రాత్ర అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడే వారిని ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటంలో ఎస్సై నిమగ్నమయ్యారు. ఆటో డ్రైవర్లకు సైతం నియమ నిబంధనలు పాటించి ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా గమ్యస్థానాలకు చేర్చాలని పదేపదే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## జగ్గిరెడ్డి వైఖరి కొత్తపేటలో అశాంతిని రేకెత్తించేలా ఉంది: టీడీపీ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ప్రతి అంశాన్ని రాజకీయంగా మలుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నేత ముత్యాల బాబ్జి (జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు) ఆరోపించారు. వారి ప్రకటన ప్రకారం, నియోజకవర్గంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటే వాటిని కూడా రాజకీయ రంగు పులుముతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఏఈ నూకరాజు కుటుంబ ఆత్మహత్య కేసు, రావులపాలెంకు చెందిన జగదీశ్వర్ రెడ్డి మరణం వంటి అంశాల్లో ప్రభుత్వం, పోలీసులు, బాలల హక్కుల కమిషన్ న్యాయం కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ వాటిని కూడా రాజకీయంగా



చూపించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. గతంలో విజయసాయిరెడ్డి నాయకత్వాన్ని అనుసరించిన జగ్గిరెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. ఆత్రేయపురం రోడ్డు వివాదం సహా చిన్న సంఘటనలకూ రాజకీయ రంగు పులుముతూ టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పోలీసు అధికారులను సైతం బెదిరించే ధోరణి ప్రదర్శించడం, కోర్టులు, చట్టాలను తక్కువ చేసి మాట్లాడటం అలవాటుగా మారిందని ఆరోపించారు. కొత్తపేట నియోజకవర్గంలో అశాంతిని సృష్టించేలా వ్యవహరిస్తున్న జగ్గిరెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూసి భాస్కరరావు (క్లస్టర్ కో-ఇన్‌చార్జి), వాసంశెట్టి సత్యనారాయణ (కొత్తపేట గ్రామ టీడీపీ అధ్యక్షుడు), తమ్మన సాయి ప్రసాద్ (వాడపల్లి దేవస్థానం పాలకవర్గ సభ్యుడు), కముజు శ్రీనివాసరావు (డివిజన్ విజిలెన్స్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు) తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులపై అక్రమ కేసులు ఆపాలి: చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం గ్రామంలో ఓ బాలింత మహిళ కుటుంబాన్ని రాజకీయ కక్షతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ డ్రైన్‌పై పలక ఏర్పాటు చేసుకోవడాన్ని కొందరు అడ్డుకోవడంతో పాటు రాత్రివేళ తొలగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు డ్రైన్, రహదారి ప్రభుత్వానికి చెందినవేనని స్పష్టం చేసినప్పటికీ వివాదం సృష్టిస్తున్నారని అన్నారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు వెళ్లిన గ్రామ పెద్దలపైనే కేసులు నమోదు చేయడం ఖండనీయమని, టీడీపీ నాయకుల ఒత్తిళ్లతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారనే భావన ప్రజల్లో ఉందని జగ్గిరెడ్డి ఆరోపించారు.





పోలీసులు రాజకీయాలకు అతీతంగా చట్టం ప్రకారం వ్యవహరించాలని, బాలింత మహిళను వేధించడం, గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులపై కేసులు నమోదు చేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వేధింపులు కొనసాగితే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రాఖీ ఆకారంలో ఆకట్టుకున్న అబ్దుల్ కలాం విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

రాఖీ పండుగ (రక్షాబంధన్) సందర్భంగా అన్నదేవరపేట గ్రామంలో డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం హైస్కూల్ లో ఆల్ ఇండియా కరాటే హెడ్ కోచ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎల్. నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణను బెలూన్లతో అలంకరించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.జపాన్ నుంచి గోజుర్యూ 9వ డాన్ పొందిన కోచ్ ఎల్. నాగేశ్వరరావుతో పాటు గోజుర్యూ ఏపీ చీఫ్ ఎం.వి. రామమూర్తి రాజు, ఏపీ ట్రెజరర్ ఎం.హెచ్.ఎం. ప్రసన్న కుమారి, ఈస్ట్ గోదావరి గోజుర్యూ సెక్రటరీ కె.ఎస్. మణికంఠ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మరక్షణ, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, ఆత్మరక్షణపై విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. కాంచో నాగేశ్వరరావు వంటి ప్రముఖులు పాఠశాలను సందర్శించడం విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని డైరెక్టర్ స్వామి తెలిపారు.

# ఏపీలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పురోగతి, చేపడుతున్న చొరవపై ఏలూరు జిల్లా రెండవ స్థానం

## ఏలూరు జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, (ఏపీ సిపిడిసిఎల్ సిఎండి) లోతేటి శివశంకర్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.
జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశమందిరంలో శుక్రవారం ఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులతో, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వితో కలసి జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, ఏపీ సిపిడిసిఎల్ సిఎండి లోతేటి శివశంకర్ సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 పురోగతి, చేపడుతున్న చొరవపై ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని, ఈ సంధర్భంగా జిల్లా యంత్రాంగంకు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఎన్నికలు పక్రియను విజయవంతం చెయ్యుటకు సంసిద్ధులుగా ఉండాలని, లోతేటి శివశంకర్ కోరారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను తెలియజేశారు. జిల్లా పరిశీలకులు లోతేటి శివశంకర్,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా వారు లేవనెత్తిన అంశాలను నివృత్తి చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఏలూరు క్షేత్రస్థాయిలో పోలింగు స్టేషన్లు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026 పురోగతి, బియల్వో లు పనితీరును అధ్యయనం చేశామని, నాకు సంతృప్తి కలిగిందని అన్నారు. ఎటువంటి లోపాలు లేని ఓటరు జాబితా నిరంతరాయంగా మార్పులు, చేర్పులు చేస్తూ, అనర్హులను తొలగిస్తూ, అర్హులను జతచేస్తూ స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన విధులు, సమష్టి కృషితో దోషరహిత ఓటర్ల జాబితాను సిద్ధం చెయ్యుటలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు సహకారాన్ని అందించాలని అన్నారు. అభ్యంతరాలు గడువు ఈ నెల 30వ తేదీ వరకు ఉందని, రెండు రోజుల్లోగా వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు తెలియజేయవచ్చునని అన్నారు. అక్టోబరు 03న ఓటర్ల తుది జాబితా ప్రచురణే లక్ష్యంగా జిల్లాయంత్రాంగం నుండి బియల్వో వరకు మనస్సు పెట్టి పనిచెయ్యాలని ఇందుకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు సహకారం, సమన్వయం చాలా అవసరమని స్పష్టం చేశారు.
జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 ప్రత్యేక దృష్టిపెట్టామని, క్షేత్రస్థాయిలో పరిశీలన, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు, క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఏపీలో రెండవస్థానంలో నిలిచామని ఎంతో ఆనందం, స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ఇందుకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకారం ఎంతో అమూల్య మైనదని ఈ సందర్భంగా వారిని అభినందించారు. మేజరు ఇబ్బందులు ఎక్కడ తలెత్తలేదని, అయితే పేర్లలో చిన్నచిన్న తప్పులు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఫారం 06 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి యం.శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో లు కె.లక్ష్మీప్రసన్న, యం.వి.రమణ, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్, వి.వి.యస్.శర్మ, యస్సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, జిల్లా విద్యా శాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, ఏఇ ఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు సిపిఐ (యం) యస్.సత్య నారాయణ, యం.ఇసాకు, బియస్పి ఏ.రతన కాంత్, టీడీపీ కె.అచ్యుతబాబు, వైఎస్ఆర్సిపి పార్టీ వి.స్టాన్లీ బాబు, యల్.వి.సుభాష్, తుమరాడ స్రవంతి, ఐయన్సి ఆర్.రామచంద్ర రావు, బిజెపి నెరుసు నెలరాజ, గాది రాంబాబు, అనిల్ ఆచార్య, జనసేన తాతపూడి రామ్ చందు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య పేటలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ఇందులో భాగంగా యలమంచిలి మండలం ఆర్యపేట గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను కూటమి నాయకులు ప్రారంభించారు.రోడ్డు, డ్రైన్ నిర్మాణంతో స్థానిక ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు తొలగడంతో పాటు వర్షాకాలంలో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఈ పనులు పూర్తికావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.
గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి రూ.15 లక్షల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.

## సి.పి.ఆర్. (కార్డియోపల్మనరీ రిససిటేషన్)
# గుండె మరలా తిరిగి కొట్టుకునేందుకు ఉపయోగపడే ప్రక్రియ.



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీఐ బి. యాదగిరి , ఎస్ఐ వి. క్రాంతికుమార్ , ప్రభుత్వ వైద్యాధికారి వైద్యాధికారి బి .మణి కంఠేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయినప్పుడు ముందుగా (సీన్ సేఫ్టీని) వారు పడిపోయిన ప్రదేశం సహాయం చేసే వారికి ప్రమాదకరంగా ఉందా లేదా అని పరిశీలించాలని సూచించారు.అనంతరం భుజాలను తట్టి స్పందిస్తున్నారా లేదా అని పరిశీలించి, మెడ భాగం (విండ్ పైప్) పక్కన శ్వాస ఉందో లేదో నిర్ధారించుకోవాలన్నారు.శ్వాస లేకపోతే వెంటనే 108కు సమాచారం అందించి సీపీఆర్ ప్రారంభించాలని సూచించారు.ఛాతీ మధ్యభాగంలో రెండు చేతులతో గట్టిగా, వేగంగా నిమిషానికి సుమారు 100-120 కంప్రెషన్లు ఇవ్వాలని తెలిపారు.
శిక్షణ పొందిన వారు అవసరమైనప్పుడు రెస్క్యూ బ్రీతింగ్(మౌత్ టు మౌత్) కూడా అందించవచ్చని వివరించారు. అత్యవసర సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకొల్లు 10 కే రన్ విజయవంతం చేయాలి

## అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభవన్రాజు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
పాలకొల్లు రన్నర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 25న నిర్వహించే పాలకొల్లు 10కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాస్మో కల్చరల్ క్లబ్ అధ్యక్షులు, మరియు రాష్ట్ర ఆక్వా సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మో కల్చరల్ క్లబ్ కళావేదికపై శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ భగవాన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఆరోగ్య పరిరక్షణ కోసం వాకింగ్ రన్నింగ్ వంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గాంధీ భగవాన్ రాజు అ న్నారు. విజయవాడ విశాఖపట్నం తదితర పెద్ద పట్టణాల్లో నిర్వహించే 10 కిరణ్ కార్యక్రమాన్ని పాలకొల్లు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు కాస్మో కల్చరల్ ఆధ్వర్యంలో టెన్నిస్ సెటిల్ టోర్నమెంట్లు రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 10కే రన్ కార్యక్రమం పోస్టర్ను, గాంధీభవన్ రాజు, టెన్ కే రన్ నిర్వాహకులు నిర్వాహకులు చేతుల మీదుగాఆవిష్కరించారు.
డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ,సంధ్య మెరన్స్ ఏ ఓ యతి రాజు రామలింగరాజు, వెంకటేశ్వర వర్మ, కోటి రామచంద్ర రాజు, చిన్న వర్మ, చేకూరు సూరిబాబు వర్మ, డాక్టర్ పవన్ సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు. జిఎస్ఎన్ మూర్తి స్వాగతం పలికి కార్యక్రమం ప్రారంభించారు.

# అన్నకు ప్రేమతో.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు రాఖీలు కట్టిన విద్యార్థినులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. అన్నకు ప్రేమతో పలువురు మహిళలు, విద్యార్థినులు ఎంపీకి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం నుంచే ఎంపీని కలిసేందుకు మహిళలు, విద్యార్థినులు, పార్టీ మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను కలిసి రాఖీ కట్టారు. అనంతరం వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఎంపీ కార్యాలయానికి చేరుకుని రాఖీలు కట్టి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.రాఖీలు కట్టిన మహిళలు, విద్యార్థినులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా మిఠాయిలు తినిపించారు.తనపై చూపిన అభిమానానికి, ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి కుటుంబంలో సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు మరింతగా పెరగాలని ఆకాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన నివాసం, క్యాంపు కార్యాలయంలో వినతుల స్వీకరణ వట్లూరు పంచాయతీ పరిధిలోని సీతాపురం కాలనీ (రాఘవ ఎస్టేట్స్)లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నూతనంగా నిర్మించిన నివాసం, క్యాంపు కార్యాలయంలో కూడా శుక్రవారం సందడి నెలకొంది.నియోజకవర్గాలు, వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన వివిధ సమస్యలపై వినతి పత్రాలను ఎంపీ స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఆయన, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి చంటి

- ఆత్మీయంగా రాఖీలు కట్టిన టీడీపీ మహిళా నాయకులు..
- అక్కచెల్లెమ్మలకు చీరల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ వాతావరణం నెలకొంది. టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బడేటి చంటికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.టీడీపీకి చెందిన మహిళా నాయకులు, లేడీ లెజెండ్స్ ఎమ్మెల్యే బడేటి చంటికి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత, అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి అక్కచెల్లెమ్మలకు ఆత్మీయంగా చీరలను పంపిణీ చేశారు. చీరలు అందుకున్న మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పౌర్ణమి వేడుకల్లో మహిళా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా క్యాంపు కార్యాలయం సందడిగా మారింది.మహిళా నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే బడేటి చంటి ఆప్యాయంగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కచెల్లెమ్మలతో ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి-అనకాపల్లి
స్థానిక నారాయణ స్కూల్‌లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆప్యాయత, అనుబంధాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజా మాట్లాడుతూ రాఖీ అనేది రక్షణకు ప్రతీక అని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న పవిత్రమైన బంధానికి రక్షాబంధన్ నిదర్శనమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, వాటి విలువలు తెలియజేసినట్లవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, ప్రిన్సిపల్ రాజా, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ గ్రేసీ, డీన్ నాగభూషణం, ఉపాధ్యాయులు, ఏవోలు శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, లోతేటి శివశంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.
ఏలూరు, జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం ఒక్కరోజు కార్యక్రమానికి జిల్లాకు వచ్చిన జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, (ఏపీ సీపీడీసీఎల్, సిఎండి) లోతేటి శివశంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టరుతో పాటు అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్నలు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, ఆర్డీవో లు కె.లక్ష్మీప్రసన్న, యం.వి.రమణ, ఆర్వోలు, ఏఇఆర్వోలు, జిల్లాకు చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు పాల్గొన్నారు.ద

## ఏలూరు జిల్లాలో ఘనంగా 'వృక్షా బంధన్' కార్యక్రమం.




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.
ఏలూరు జిల్లా అటవీ శాఖాధికారి (డీఎఫ్ఓ) పి.వి. సందీప్ రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అటవీ రేంజ్ పరిధిలలో 'వృక్షా బంధన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "చెట్టుకి రాఖీ... ప్రకృతికి రక్షణ" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా అటవీ శాఖాధికారి ఆదేశానుసారం జిల్లా పరిధిలోని , ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, కన్నపురం, పోలవరం, కుక్కునూరు, అమరవరం తదితర అన్ని రేంజ్లలోనూ ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఈ అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామసింగవరం అటవీ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటి, వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేస్తూ చెట్లకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కె.ఎస్.వి. హరి గోపాల్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ఏలూరు సిబ్బంది, టి.వి. పద్మావతి, ప్రధానోపాధ్యాయురాల, జెడ్పీ ఉన్నత పాఠశాల, రామసింగవరం. రామసింగవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వన సంరక్షణ సమితి సభ్యులు, పాల్గొన్నారు.

## ఆత్మీయ అనురాగ బంధాలకు రక్షాబంధన్ స్ఫూర్తినిస్తుంది



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి
ఆత్మీయ అనురాగాలకి, దేశభక్తికి ప్రతీకైనది... "ర క్షాబంధన్ " స్ఫూర్తినిస్తుందని... వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. నేడు శ్రావణ పౌర్ణమి మరియు రాఖీ పండుగ సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలనందు రాఖీ పండుగ ఉత్సవం నిర్వహించారు. విద్యార్థుల మధ్య పరస్పర స్నేహ పూర్వక వాతావరణం నిలువుటకు రాఖీ పండుగ దో హదపడుతుందని అన్నారు. వంకవారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు రక్షాబంధన్ ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. విద్యార్థులకి రాఖీలు అందించి, పరస్పరం కట్టుకుని " నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనందరం ఈ దేశానికి ధర్మానికి రక్ష " అని చెప్పుకుంటూ భారత్ మాతాకీ జై నినాదాలు తో రాఖీ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఉ ద్రింకల శివశంకర్, కూరాకుల వెంకటేశ్వరరావు, బొంతు రామకృష్ణ, తెల్లం వెంకటేశ్వరరావు,వి కామేశ్వరి, కే గౌరీ శ్రీ, పి అమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ శాఖల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

ఆయా ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి సకాలం లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు ఏ దశలో ఉన్నాయి, ఎంత పని పూర్తి అయ్యింది ఆరా తీసి, ఆయా పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో, గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్.అండ్.బి పరిధిలో చేపట్టిన బ్రిడ్జి పనుల్లో పురోగతి తక్కువగా ఉందని, టెండర్ దశలో మరియు నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన -3 కింద చేపట్టిన



బ్రిడ్జి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సాస్కి కింద 29 పనులు మంజూరు కాగా, వచ్చే సమావేశం నాటికి అన్ని పనులను గ్రౌండ్ చేయాలన్నారు. పిఎంజిఎస్వై కింద 11 రోడ్లు, రెండు బ్రిడ్జిలు మంజూరు కాగా, ఇందుకు సంబంధించి అగ్రిమెంట్ పూర్తి చేసి వచ్చే నెలలోపు పనులు మొదలు పెట్టాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణానికి సంబంధించి బిలో బేస్మెంట్, బేస్మెంట్ స్థాయిలో ఉన్న భవనాలను వేగవంతంగా నిర్మాణం చేపట్టాలని, పూర్తయిన భవన నిర్మాణాలను ఆయా శాఖలకు అప్పగించాలన్నారు. ఎంపీ నిధుల కింద మంజూరైన అన్ని పనులు గ్రౌండ్ చేయించి పూర్తి చేయించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో అన్ని హాస్టల్స్ లలో మరుగుదొడ్లు ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండరాదని, ఒకసారి సర్వే చేయించి అవసరమైన చోట మరుగుదొడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, దేవాలయాల వద్ద ప్రాధాన్యతగా మరుగుదొడ్ల పనులు పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఆత్మకూరు - అనంతపురం పరిధిలో జలజీవన్ మిషన్ కింద పైప్లైన్ పనులు పది రోజుల్లోగా వేగవంతంగా చేపట్టాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఆర్ఆర్ఆర్ కింద 27 పనులు మంజూరు కాగా, ఐదు పనులు పూర్తి కాగా, మిగిలిన అన్ని పనులను గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టైం లైన్ ప్రకారం అన్ని పనులను ఆయా శాఖల అధికారులు పూర్తి చేయడంపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, మైన్స్ ఏడి ఆదినారాయణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, సీపీఓ బాలాజీ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎంపీ అంబికాకి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళలు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం కలెక్టరేట్లో నిర్వహించిన సీఎం వీసీ కార్యక్రమానికి హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణని ఓం శాంతి ట్రస్ట్ బ్రహ్మకుమారీలు, మహిళలు మరియు దివ్యాంగులు ఆత్మీయంగా కలిశారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు ఎంపీ అంబికాకి రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతను మరింత బలపరిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. సోదర, సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఎంపీ అంబిక ఆకాంక్షించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో ఉద్రిక్తత...! హైవే దిగ్బంధం





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ పోరుబాట ఉరవకొండ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో హైవే దిగ్బంధం చేశారు. అనంతపురం - బళ్లారి హైవేపై రైతులతో కలిసి బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హంద్రీనీవా, హెచ్ ఎల్సీ కాలువల ద్వారా వెంటనే సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ సమీపంలోని రైతులు హంద్రీనీవా బ్రిడ్జి పై నిరసన, పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా రైతులు కూలి పనులు చేసుకునే వారు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ గోడును ఈ విధంగా వ్యక్తం చేశారు.

## వైకాపా నాయకుడిని పరామర్శించిన వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం

టౌన్ మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు ముదిరెడ్డిపల్లి పాతూరుకి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు నరసింహారెడ్డిని శుక్రవారం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి పరామర్శించారు. నరసింహారెడ్డి గత కొద్దిరోజుల క్రితం గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకుని గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న గుడ్డంపల్లి వేణు రెడ్డి ముద్దిరెడ్డిపల్లిలోని నరసింహారెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కురుబ సంఘం కార్యనిర్వహణ అధ్యక్షులు ఎన్.ఏ.శివ, నాయకులు ఆసిఫుల్లా, చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్ వాల్మీకి, శివా రెడ్డి, బండి రాము, రాఘవేంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు రెడ్డి, బాలాజీ, హర్ష, నటేష్, నరేష్, మంజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకోవడం అభినందనీయం -ఎనిమిది మందికి కుర్చీల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రోటరీ క్లబ్ ప్రతినిధులు సేవా కార్యక్రమాలు చేయబడుతుండటం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.40 వేల విలువ చేసే 8 కుర్చీలను దివ్యాంగులకు వితరణ గావించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, దివ్యాంగులకు అవసరమైన లబ్ధిదారులకు చక్రాల కుర్చీలు అందజేసి రోజువారీ జీవనాన్ని సులభతరం చేస్తుండటం ఎంతో తృప్తినిస్తోందన్నారు. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం, స్వావలంబన పెరగాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సమానత్వం, సమగ్రతను పెంపొందిస్తాయని తెలిపారు. ఇప్పటికీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి విజయ్, మహిళా విభాగ అధ్యక్షురాలు విద్య, కార్యదర్శి స్వాతి, సభ్యులు అరుణ్ కుమార్, ఓబుల కొండయ్య, శివయ్య, గిరిధర్, రమేష్, శ్రీనివాసులు, కళ్యాణ్, వెంకటరమణ, పవిత్ర, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరెంటును కొనొచ్చు నీళ్లను కొనలేము -మాజీ మంత్రి సాకే శైలజనాథ్.



ప్రజాభూమి, పుట్లూరు.

రాయలసీమ పట్ల ప్రభుత్వ పెద్దలు కక్షపూరితంగా వ్యవహరించొద్దని మాజీ మంత్రి శైలజనాథ్ సూచించారు. శ్రీశైలం నుంచి నీటిని తరలించే విషయంలో ప్రాంతాల మధ్య విభేదాలు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా తరలించుకోండని అదే సమయంలో రాయలసీమలో హక్కు గా ఉన్న నీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖలో మంత్రులు సంతోషంగా ఉన్నారేమో గానీ రైతులు ఆనందంగా లేరని చురకలంటించారు. సాగు కోసం నీళ్లు ఇచ్చేది లేదని ప్రభుత్వమే చెబుతుందని ఇలాంటి ప్రకటనలతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి వస్తుందని కరెంటును కొనగలం నీటిని కొనలేమని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం తరలించవద్దని సూచించారు. తక్షణం శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన స్టార్ స్పోర్ట్స్ కమిటీ అనంతపురం జిల్లా కోఆర్డినేటర్, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమేల గోకుల్ రెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగరఅధ్యక్షులు కసిరెడ్డి కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో 100 శాతం పూర్తి చేసిన నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఇంటింటికి టీడీపీ - డోర్ టు డోర్" కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సన్మానించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ పరిధిలోని 2,8,9,10,11వ డివిజన్ లకు చెందిన యూనిట్, బూత్, కో-బూత్ ఇన్చార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా 100 శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసిన నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్ల తమకున్న నిబద్ధతను మరోసారి చాటుకున్నారని అభినందించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం తప్పకుండా ఉంటుందని, ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి, 11వ క్లస్టర్ ఇంచార్జ్ ఫిరోజ్ అహ్మద్, యూనిట్, డివిజన్, బూత్, కో-బూత్ ఇన్చార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి -ఏఐఎస్ఎఫ్ డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం నిర్దేశించిన పాఠశాల నిర్వహణ సమయాలను ఉల్లం ఘిస్తూ విద్యార్థులను ఎక్కువ గంటల పాటు తరగతుల్లో ఉంచుతున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురంలోని శ్రీచైతన్య పాఠశాల గేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, మానసిక వికాసం, ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పాఠశాలల నిర్వహణ సమయాలపై స్పష్టమైన నిబంధనలు విధించిందన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా శ్రీచైతన్య పాఠశాలను అధిక సమయం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. చిన్న వయస్సులోనే విద్యార్థులను ఎక్కువ గంటల పాటు తరగతుల్లో ఉంచడం వల్ల వారిపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు తగినంత విశ్రాంతి, క్రీడలు, వినోదం, కుటుంబ సభ్యులతో గడిపే సమయం కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులపై అధిక విద్యా ఒత్తిడి పెంచకుండా వారి సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పాఠశాలలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బద్రీనాథ్, నియోజకవర్గ నాయకులు దేవా, సునీల్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రాల అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దివ్యాంగుల సంక్షేమానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీరేపల్లి పంచాయతీ పరిధిలోని పెద్ద గుడ్డంపల్లి గ్రామానికి చెందిన బీరలింగప్పతో పాటు మరో దివ్యాంగుడికి రూ.25 వేల విలువైన రెండు వినికిడి యంత్రాలను శుక్రవారం అందజేశారు. వినికిడి యంత్రాల అవసరం ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెంటనే స్పందించి, కేవలం రెండు రోజుల్లోనే అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ వినికిడి యంత్రాలను బాధితులకు అందజేశారు. తమ అవసరాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించి వినికిడి యంత్రాలు అందించేందుకు సహకరించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు బాధితులుకృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



## సెయింట్ ఆన్స్ హై స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురము

తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలను స్మరించుకుంటూ శుక్రవారం సెయింట్ ఆన్స్ హై స్కూల్ ఆవరణంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ థటరీసా అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవ సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అరుణ, సిస్టర్ అమృత, సిస్టర్ పుష్పలీల, సిస్టర్ సుజాత, సిస్టర్ వినీల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా తెలుగు ఉపాధ్యాయిని మురారి రఘు గాయత్రి వక్తలను పరిచయం చేస్తూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన కృషిని కొనియాడారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మాతృభాషను ప్రతి ఒక్కరూ ప్రేమించాలి అలాగే ఇతర భాషలను గౌరవించాలి, గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషను సరళమైన వాడుక భాషలో జరగాలని కృషి చేసిన మహానుభావుడు అని ఆయన సాహిత్య సేవలను అభినందించారు. సాహిత్య సంబరాలు ఈ సందర్భంగా పిల్లల చేత గిడుగు రామ్మూర్తి పంతులుగా అబ్దుల్ అనాస్, తెలుగు తల్లిగా అక్షిత సరస్వతిగా వాణి వేషధారణ ప్రతి ఒక్కరి హృదయాన్ని ఆకట్టుకున్నారు. అలాగే తెలుగు భాష గొప్పతనం అంటూ నాలుగో తరగతి పిల్లలు తెలుగంటే పెరుగన్నం తెలుగు అంటే గుత్తొంకాయ అంటూ పదవ తరగతి పిల్లలు చేసిన నృత్య సన్నివేశాలను కొనియాడారు. అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు సత్కారాలు 2025 - 26 సం"లో 10వ తరగతి పరీక్షల్లో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన 27 మంది విద్యార్థులకు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు టీవీ రెడ్డి చక్కని జ్ఞాపిక, ప్రశంస పత్రాలను అందించారు తెలుగు భాషను ప్రోత్సహిస్తున్న హై స్కూల్ యాజమాన్యానికి, తెలుగు ఉపాధ్యాయురాలిని, అభినందిస్తూ జ్ఞాపిక శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లతో విజన్ యాక్షన్ యూనిట్స్, పీ4 తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

విజయవాడ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో విజన్ యాక్షన్ యూనిట్స్, పీ4 మరియు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నాను. జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, ప్రజలు-ప్రభుత్వం-పారిశ్రామికవేత్తలు-స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసే భాగస్వామ్య అభివృద్ధిపై సమావేశంలో సమీక్ష జరిగింది. ముఖ్యంగా పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారించాం. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, సీపీఓ బాలాజీ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, జీఎస్ఈబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, మెప్మా పీడీ విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాద వ్ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా సమన్వయంతో పనిచేస్తాం.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత... ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహణ

**- : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని శిల్పారామం, బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపం వద్ద జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. అవసరమైన చోట బ్యారీకేడ్లను ఏర్పాటు చేయించాలన్నారు. హెలిప్యాడ్ లో విఐపీలు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను వ్యక్తిగతంగా పరిశీలన చేయాలని, అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా ద్వారా సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ఎంవైఆర్ కళ్యాణ మండపం, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్ (అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ సీఎం పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, డిపిఓ నాగరాజ నాయుడు, డిఎస్పిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నాయకులు, టిడిపి కార్యదర్శి శ్రీధర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు మండలంలో వృద్ధుడి కిరాతక హత్య కేసు ఛేదన నలుగురు నిందితుల అరెస్టు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కలసపాడు మండలం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిట్టిపోయిన శ్రీనివాసులు 68 సంవత్సరాలు అనే రైతు పొలంలోని బోరు వద్ద ఉండగా ముగ్గురు దుండగులు గొడ్డలితో నరికి కర్రలతో కొట్టి అతికిరాతంగా నరికి చంపి పరారయ్యారు. ఈ ఘటనపై ఈనెల 21వ తేదీ కేసు నమోదు చేసిన పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు కలసపాడు ఎస్సై సుభాన్ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయి నిఘాను ఉపయోగించి కేసును వేగవతంగా చేదించారు. ముదిరెడ్డిపల్లి గ్రామం పరిసరాల్లో 1.30 ఎకరాల డీకేటి భూమి కొనుగోలు మరియు ఉమ్మడి బోరు విషయంలో మృతుడు శ్రీనివాసులు అదే గ్రామానికి చెందిన పుల్లెం చిన్న కొండయ్య తీవ్రమైన కక్ష పెంచుకున్నాడని మృతుడి కుటుంబం ఎదుగుదలను చూసి అసూయతో రగిలిపోయి అంత పొందించడానికి బ్రాహ్మణపల్లెకు చెందిన తన బంధువు బొట్టా గురు రాఘవేంద్ర, పెట్లు భరత్ అలియాస్ బన్నీ, మరియు కలివెల జాన్ మోష లను రంగంలోకి దించి వారికి 6 లక్షల రూపాయలు సుఫారి ఒప్పందం కుదుర్చుకొని లక్ష రూపాయలు అడ్వాన్సు ఇచ్చినారు. పథకం ప్రకారం తయారుచేసిన గొడ్డలి మరియు కట్టెలతో దాడి చేసి బోరు వద్దకు వెళ్ళిన శ్రీనివాసులను అత్యంత దారుణంగా హత్య చేశారని తెలిపారు. హత్యకి పాల్పడి సహకరించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని సుఫారి మొత్తం లక్ష రూపాయలలో 50 వేలు నగదును నేరానికి ఉపయోగించిన బజాజ్ పల్సర్ బైక్ హత్యకు వాడిన రక్తపు మరకల ఇనప గొడ్డలి మరియు రెండు లావుపాటి కర్రలు నేరం సమయంలో నిందితులు ధరించిన రక్తపు మరకలు గల 3 చొక్కాలు నిందితుల నలుగురి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు వారిపై కేసు నమోదు చేసి బద్వేల్ కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలియజేశారు. ఈ కేసులో సహకరించిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ సిఐ, పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్ రావు, పోరుమామిళ్ల ఎస్ఐ హనుమంతు, కలిసపాడు ఎస్సై సుభాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరణం అంతం కాదు.. నేత్రదానంతో కొత్త జీవితం ప్రారంభం - డా. లక్ష్మీకాంత్



ప్రజాభూమి,పులివెందుల
జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డాక్టర్ అగర్వాల్ నేత్రాలయం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నేత్రదానంపై రూపొందించిన గోడపత్రాలను మెడికల్ సూపరింటెండెంట్ డా. లక్ష్మీకాంత్, డాక్టర్లు జీషిత, ప్రసన్నలక్ష్మి, రూప, సౌజన్య, ధర్మతేజ, మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ సౌభాగ్యకుమారి, సేవాసమితి అధ్యక్షులు రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా. లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మరణం జీవితానికి అంతమైనా నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని, ఇది అత్యున్నత మానవతా సేవ అని అన్నారు.దేశంలో లక్షలాది మంది కార్నియా సమస్యతో బాధపడుతున్నారని, దాతల సంఖ్య పెరిగితేనే అంధత్వ నిర్మూలన సాధ్యమని వైద్యులు తెలిపారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని కోరారు.కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి, సిబ్బంది, టెక్నీషియన్ అరవింద్ పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ తనూజ



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారిపల్లె సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ తనూజ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, సచివాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, సేవల అందుబాటు తీరుపై ఆరా తీశారు.సచివాలయ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సచివాలయం స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి, బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల
నర్రావుల అమూల్య దేవి,నరావుల చైతన్య ఆనంద రెడ్డి దంపతుల కుమారుడు గౌతమ్ రెడ్డి అను వరునికి, పులి శశికళ,పులి చంద్రశేఖర్ రెడ్డి దంపతుల కుమార్తె శ్రేయ అను వధువుకు శుక్రవారం పులివెందుల ఎస్సీ ఎస్సార్ గార్డెన్ కళ్యాణ వేదికలో ఘనంగా వివాహం జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, శాసనమండలి మాజీ సభ్యుడు,టిడిపి నాయకులు బీటెక్ రవి, టిడిపి సీనియర్ నాయకుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి , ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు వధూవరులను ఆశీర్వదించారు. మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం అతి పవిత్రమైనదని,ఈ బంధానికి వివాహం చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుందని తులసి రెడ్డి అన్నారు.

## నేడు శ్రీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని పాపాగ్ని నది తీరాన ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా శనివారం నేడు ఉదయం 10 గంటలకు స్వామివారి, అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్, ఆలయ పాలకమండలి చైర్మన్ పి.వి. రమణ కోరారు.

## ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనకు 12 ఏళ్లు - ఆర్థిక సమ్మిళితత్వంలో విప్లవాత్మక ప్రస్థానం : బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ




ప్రజాభూమి పోరుమామిళ్ల :
దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రారంభమైన ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన 12 ఏళ్లలో ఆర్థిక సమ్మిళితత్వానికి బలమైన పునాది వేసింది అని ఆమె మీడియా తో అన్నారు. దాదాపు 33 కోట్ల మంది మహిళలు తమ సొంత పేర్లతో బ్యాంకు ఖాతాలను ప్రారంభించారు. 15 ఏళ్లు పైబడిన వారిలో బ్యాంకు ఖాతాల యాజమాన్యం 89%కి చేరుకుంది. దేశంలోని దాదాపు ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు విస్తరించడం ద్వారా ప్రజల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూరింది. సమగ్ర ఆర్థిక అభివృద్ధి -- సాధికారత కలిగిన ప్రజలు -- వికసిత్ భారత్ దిశగా అడుగు పడింది అని అన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ దంపతుల 30వ పెళ్లిరోజు వేడుకలు

### దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పండ్ల పంపిణీ



ప్రజాభూమి , పులివెందుల
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ 30వ వివాహ వార్షికోత్సవాన్ని పులివెందులలో ఘనంగా నిర్వహించారు.కడప జిల్లా చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పులివెందుల మెడికల్ కాలేజీలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ జగన్, భారతమ్మ దంపతులు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు వరప్రసాద్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి హృషికేశవ రెడ్డి, వీరారెడ్డి, గంగన్న, జనార్ధన్ రెడ్డి, మెడికల్ కాలేజీ డాక్టర్లు, సిబ్బంది, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైదుకూరు డీఎస్పీకి రాఖీ కట్టిన ఓం శాంతి సభ్యులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా, పోరుమామిళ్ల: రాఖీ పౌర్ణమి సందర్భంగా మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్‌ను పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఓం శాంతి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు ఓం శాంతి సభ్యులు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థుల సత్తా

### - క్యూస్పైడర్స్ సంస్థలో 20 మందికి ఉద్యోగాలు



ప్రజాభూమి, వేంపల్లె
క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో క్యూస్పైడర్స్ సంస్థకు ఆర్కే వ్యాలీకి చెందిన 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ తెలిపారు. క్యాంపస్‌లో ఆగస్టు 26న నిర్వహించిన ఈ నియామక ప్రక్రియలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రీ-ప్లేస్‌మెంట్ సెషన్, ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్ తదితర దశల్లో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి 20 మందిని తుది ఎంపిక చేశారు. ఎంపికైన వారందరికీ సంస్థ ఉద్యోగ ఆఫర్లు అందించింది. విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అందిస్తూ, ప్రముఖ సంస్థలను క్యాంపస్‌కు ఆహ్వానించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్, డీన్ అకాడెమిక్స్ రమేష్ దౌండ్కర్ అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎన్. సత్యానందరామ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ఎస్. సుందర్, అధ్యాపకులు, కెరీర్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ బృందాన్ని డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ అభినందించారు.

## భాకరాపేటలో ప్రయాణికుల అవస్థలు

### - సమయానికి రాని బస్సులు- బస్టాండ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట గ్రామంలో బద్వేల్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం బస్సుల కోసం చాలాసేపు వేచి చూసిన ప్రయాణికులు పోరుమామిళ్ల, కలసపాడు, బద్వేల్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు అవస్థలు పడ్డారు. భాకరాపేటలో బస్సులకోసం వేచి ఉండే ప్రయాణికులకు సరైన బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ఎండ,వర్షాలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు బస్సుల కోసం రోడ్డుపై వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు భాకరాపేట మీదుగా నడిచే బస్సుల సమయాలను క్రమబద్ధీకరించి, నిర్ణీత సమయాలకు సర్వీసులు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం భాకరాపేటలో బస్టాండ్ లేదా కనీసం షెల్టర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పులివెందుల అర్బన్ సీఐగా పురుషోత్తం రాజు బాధ్యతల స్వీకరణ



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల అర్బన్ సీఐగా పురుషోత్తం రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో సీఐగా పనిచేసిన శ్రీరామ్ భూ వివాదంలో కేసు నమోదులో జాప్యం, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలతో ఆయన్ను విఆర్‌కు పంపుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఆయన స్థానంలో కడపలో సైబర్ క్రైమ్ సీఐగా పనిచేస్తున్న పురుషోత్తం రాజును పులివెందుల అర్బన్ సీఐగా నియమిస్తూ కర్నూల్ రేంజ్ అధికారి కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం పురుషోత్తం రాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### - ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని చాటిన విద్యార్థులు

### - కస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం పరస్పరం రాఖీలు కట్టుకుని ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని చాటుకున్నారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, ప్రేమ, బాధ్యత, నమ్మకం, గౌరవం, పరస్పర రక్షణకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పండుగల వెనుక ఉన్న సాంస్కృతిక, నైతిక విలువలను తెలుసుకోవడం ద్వారా మంచి వ్యక్తిత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




## శ్రావణ పౌర్ణమి సందర్భంగా శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెంకటేశ్వరాపురం గ్రామానికి చెందిన ఉభయ దాతలు సామల చెంగయ్య కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. శ్రావణమాస పౌర్ణమి శుక్రవారం కావడంతో అమ్మవారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## సిద్దవటంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### - అన్నాచెల్లెళ్ల ఆప్యాయ అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ సంబరాలు



ప్రజాభూమి, సిద్ధవటం: శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సిద్ధవటం మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని సోదరీమణులు తమ సోదరుల చేతులకు ప్రేమతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోదరులు తమ అక్కాచెల్లెమ్మల వద్ద రాఖీలు కట్టించుకుని, వారికి జీవితాంతం అండగా నిలుస్తామని, కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని ఆప్యాయంగా భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని మిఠాయిలు పంచుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలల్లో చిన్నారులు, యువతీ యువకులు సైతం రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. అనంతరం సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు బహుమతులు అందజేసి ప్రేమాభిమానాలను వ్యక్తం చేయడంతో ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది.

## వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి నేనున్నా - మాజీ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ 4వ వార్డులో కొంతకాలంగా వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా స్పందన లేకపోవడంతో ఆ సమస్యను వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్, వైకాపా పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కిషోర్ స్వయంగా దగ్గరుండి వెలగని వీధి దీపాలన్నీ వేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ వార్డులో ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. వీధి దీపాల సమస్య తీర్చినందుకు వార్డు ప్రజలు పార్నపల్లి కిషోర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన రామాలయాన్ని సందర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల గ్రామంలోని జె.ఎస్. ఆర్. వీధిలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత్ సమేత ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆలయ కమిటీ. ఆహ్వాన మేరకు. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేశాయి శారదమ్మ, డాక్టర్ మార్కా రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు వీరి వెంట ఆలయ కమిటీ శాశ్వత గౌరవాధ్యక్షులు జడపోలు శ్రీరాములు. శ్రీమతి హైమావతి. అధ్యక్షులు దేరంగుల గురయ్యా. వంశీకృష్ణ సినీ హీరో. నిఖిల్. బి సుధాకర్ రెడ్డి. బుచ్చయ్య. రంగమ్మ. ఇంకా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పౌర్ణమి వెలుగులలో చౌడేశ్వరి దేవి దర్శనం



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణం బ్రాహ్మణపల్లి రోడ్డు సమీపంలోని చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో శ్రావణమాస శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ శుక్రవారం పౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఉదయం 10.30 గంటలకు సామూహిక కుంకుమార్చన, సాయంత్రం ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.శుక్రవారం, మంగళవారం, పౌర్ణమి, అమావాస్య రోజుల్లో 108 ప్రదక్షిణలు చేసి అమ్మవారిని వేడుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకమని తెలిపారు. ఆలయ ప్రాంగణమంతా "జై చౌడమ్మ తల్లి" నామస్మరణతో మార్మోగింది.

## ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవు

### - హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రభుత్వ రెవెన్యూ డీకేటీ భూములను తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధవటం మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 873/3లో 16.40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల ద్వారా గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు బొగ్గిడి వారి పల్లె, ఉప్పరపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించినట్లు గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు భూమిని ఎవరికీ కేటాయించలేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని, నిర్మించిన గదులను శనివారం మధ్యాహ్నంలోపు తొలగిస్తామని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో వీఆర్వో రేణుక తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు - క్రీడలు ముద్దు పై భారీ ర్యాలీ

**డ్రగ్స్ వద్దోయ్ బ్రో -- యువతతో భారీ అవగాహన ర్యాలీ :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో క్రీడాకారుల పాత్ర :శాప్ ఛైర్మన్ రవి నాయుడు**

**12 వేల మందికి గంజాయి ర్యాపిడ్ టెస్టులు -- 445 మందికి కౌన్సెలింగ్ :జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు**





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం డ్రగ్స్ వద్దు బ్రో . . డ్రగ్స్ వద్దు -- క్రీడలు ముద్దు నినాదంతో స్థానిక తారకరమా స్టేడియం నుండి ఎన్ టి ఆర్ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ ని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించగా, శాప్ ఎండీ భరణి, అడిషనల్ ఎస్పి లు, హాకీ క్రీడాకారిణి రజనీ, భారీ సంఖ్యలో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాకారులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా 12 క్రీడా విభాగాల్లో అండర్--17, అండర్--23 వయో విభాగాలకు చెందిన క్రీడాకారుల కోసం నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తిరుపతికి తీసుకువచ్చి పోటీలు నిర్వహించామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 15 వేల మంది క్రీడాకారులు, పీడీలు, పీఈటీలు, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారన్నారు. పోటీలలో పాల్గొన్న వారికి మెరుగైన బస, భోజన వసతులు కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగం శాప్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని పోటీలను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు, గాయాలు చోటుచేసుకోకుండా క్రీడాకారులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వారిలో సుమారు 65 శాతం మంది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు కాగా, 80 శాతానికి పైగా క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారేనని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారికి తదుపరి స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్ ఒక అరుదైన వేదికగా నిలిచిందన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్--17, అండర్--23 వయసు క్రీడాకారులు తమ తోటి విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ, శాప్ ఆధ్వర్యంలో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి 'డ్రగ్స్ వద్దోయ్ బ్రో', 'డ్రగ్స్ వద్దు -- క్రీడలు ముద్దు', 'డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్' అనే నినాదాలతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, విక్రయాల పై కఠినంగా కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. ఈ మూడు మార్గాల్లో సమగ్రంగా చర్యలు చేపడుతూ తిరుపతి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న తిరుపతిలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. తిరుపతి వేదికగా ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలను రానున్న సంవత్సరాల్లో మరింత పెద్ద ఎత్తున నిర్వహించేలా శాప్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్‌లో నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు కేవలం పోటీలతోనే కాకుండా సామాజిక బాధ్యతతో కూడిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌కు ప్రతీకలుగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు, చట్టపరమైన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో క్రీడాకారులు తమ మద్దతు అందించారన్నారు. 'డ్రగ్స్ వద్దు -- క్రీడలు ముద్దు', 'డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వినియోగం, విక్రయం లేదా సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా మొబైల్ యూనిట్‌ను ఏర్పాటు చేసి విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 12 వేల మందికి గంజాయి ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా, 445 మందిని పాజిటివ్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. పాజిటివ్‌గా గుర్తించిన వారికి కేవలం కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా అవసరాన్ని బట్టి కౌన్సెలింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు..

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**వాహన తనిఖీలు, గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన ఎస్ఐ హరిప్రసాద్**





ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం సాయంత్రం కేటీ రోడ్డుపై బి.ఎన్. కండ్రిగ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, డ్రైవింగ్ అర్హతలు, భద్రతా నిబంధనలను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు వంటి భద్రతా నియమాలను పాటించాలని ఎస్సై సూచించారు. అనంతరం మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా నలుగురికి గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో పాల్గొన్న నలుగురికీ ప్రతికూల ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

## చంద్రగిరిలో కారు బీభత్సం.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**రోడ్డుపై వెళ్తున్న వారిపై దూసుకెళ్లిన కారు.. షాపులు, పలు వాహనాలు ధ్వంసం**



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరిలో ఓ కారు ఒక్కసారిగా బీభత్సం సృష్టించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రోడ్డుపై వెళ్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఓ మహిళ ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు, పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న షాపులపైకి దూసుకెళ్లడంతో పలు దుకాణాలు ధ్వంసమయ్యాయి. అంతేకాకుండా రోడ్డుపక్కన పార్క్ చేసి ఉన్న పలు వాహనాలు కూడా ప్రమాదంలో ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా భారీ శబ్దంతో కారు దూసుకురావడంతో అక్కడ ఉన్న స్థానికులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. ఈ ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు పరిశీలించగా, అది తిరుపతి రూరల్ మండల ఎంపీపీకి చెందిన కారుగా గుర్తించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో కారును ఎవరు నడుపుతున్నారు? డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నాడా? వాహనం అతివేగంగా నడపడం వల్ల అదుపుతప్పిందా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి అసలు కారణం ఏమిటనే విషయాన్ని నిర్ధారించేందుకు కారు పరిస్థితి, డ్రైవర్ వివరాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారి పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, బాధ్యులపై తీసుకోబోయే చర్యలపై పోలీసులు దర్యాప్తు అనంతరం స్పష్టత ఇవ్వనున్నారు.

## మేము తెలుగు దేశం పార్టీ విధేయులం, మా నాయకుడు కూరపాటి శంకర రెడ్డి మాత్రమే

## చైర్మన్ పద్మనాభ రాజు... తెలుగు దేశం పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

అదిష్టానం నియమించిన సత్య వేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి నాయకత్వంలో మేమంతా పని చేస్తామని మాకే కాదు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆయనే నాయకుడని పార్టీ సస్పెండ్ చేసిన ఎమ్మెల్యేతో మేము ఎప్పుడూ కలిసి ఉండమని మేము పార్టీకి విధేయులం అని పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పద్మనాభ రాజు మరియు సీనియర్ నాయకులు సతీశ్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అయిన మాట్లాడుతూ సత్య వేడు మండలాని కి చెందిన ఎంపీటీసీ సభ్యుడు టిడిపి సీనియర్ నాయకుడు బి బి ఎస్ రెడ్డి గృహప్రవేశానికి నేను సతీష్ నాయుడుహాజరు కావడం జరిగింది ఆ సమయంలో యాదృచ్ఛికంగా ఎమ్మెల్యే ఆదిమూలం ఎదురుపడడం జరిగింది అప్పుడు కొంతమంది ఫోటోలు తీసి గ్రూపులో పెట్టడం జరిగింది కానీ మేము గృహప్రవేశానికి మాత్రమే హాజరయ్యాము కానీ ఎమ్మెల్యే తో కూడా హాజరు కాలేదు దీనిపై కొందరు పుకార్లు చేయడం పద్ధతి కాదు సరికాదు మేము అప్పటినుండిఇప్పటివరకు శంకర రెడ్డి నాయకత్వంలోని పనిచేస్తూ ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని చైర్మన్ పద్మనాభ రాజు మరియు సతీశ్ నాయుడు మిడియా సమావేశంలో తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కేఎస్ఆర్టీసీ వోల్వో బస్సు

**డ్రైవర్ సహా 16 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం.**



ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు.

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చెంబడిపాళెం జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన మరమ్మతులకు గురై ఆగి ఉన్న కట్టెల లోడ్ లారీని కర్ణాటక ఆర్టీసీకి చెందిన వోల్వో బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు 16 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బెంగళూరు నుంచి 16 మంది ప్రయాణికులతో నెల్లూరుకు బయలుదేరిన కేఎస్ఆర్టీసీ వోల్వో బస్సు చెంబడిపాళెం జాతీయ రహదారి వద్దకు చేరుకునే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. కట్టెల లోడుతో మరమ్మతులకు గురై రోడ్డుపక్కన నిలిపి ఉంచిన లారీని బస్సు ఢీకొనడంతో బస్సులోని ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పెళ్లకూరు ఎస్ఐ ఆదిలక్ష్మి సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108 వాహనాల ద్వారా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ప్రమాదంలో చిన్నారులు కూడా ఉండటంతో ఆసుపత్రి వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. గాయాలతో బాధపడుతున్న తల్లిదండ్రులను చూసి చిన్నారులు కన్నీటి పర్యంతమవడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు.

## ఆటో డ్రైవర్‌పై దాడి.. ఆటో, నగదు, మొబైల్ దోపిడీ

**ఇద్దరు నిందితుల అరెస్ట్.. దోపిడీ సొత్తు, ఆయుధాలు స్వాధీనం**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఆటో డ్రైవర్‌పై దాడి చేసి ఆటో, రూ.6,000 నగదు, మొబైల్ ఫోన్ దోపిడీ చేసిన ఇద్దరు నిందితులను పుల్లంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో, రేణిగుంట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వై. శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో పుల్లంపేట సీఐ డి. శ్రీనివాసులు, ఎస్ఐ వి. చిన్న రెడ్డెప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. 2025 జూలై 31న రాజంపేటలో ఆటోను బాడుగకు మాట్లాడుకున్న హస్తవరం ఈశ్వరయ్య (26), బాలిపోగు రెడ్డెయ్య (25) డ్రైవర్‌ను అనంతసముద్రం సమీపంలోని జనసంచారం లేని ప్రాంతానికి తీసుకెళ్లి, ఆటోలో ఉన్న ఇనుప రాడ్డు, రింగ్ స్పానర్లతో దాడి చేసి గాయపరిచారు. అనంతరం రూ.6,000 నగదు, మొబైల్ ఫోన్‌తో పాటు ఆటోను దోపిడీ చేసిపరారయ్యారు. దర్యాప్తులో భాగంగా ఆగస్టు 27న పుల్లంపేట వద్ద ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసి, వారి సమాచారంతో బజాజ్ గోల్డెన్ ఎల్లో ప్యాసింజర్ ఆటో మొబైల్ ఫోన్, ఇనుప రాడ్డు, రింగ్ స్పానర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.ందితులను అరెస్ట్ చేసి దోపిడీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో చురుకుగా పనిచేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. రాత్రి వేళల్లో జనసంచారం లేని ప్రాంతాలకు అపరిచితులను నమ్మి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నేరస్థులు ఎంతకాలం తప్పించుకున్నా చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## మంగళగిరిలో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు కి శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ఈరోజు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నాగబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేసి స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కుమార్, పర్వతాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా నిఘాతో జూద స్థావరంపై పుత్తూరు అర్బన్ పోలీసుల దాడి

**- జూదం నిర్వహిస్తున్న నలుగురు అరెస్ట్ -- రూ.1,02,570/- నగదు స్వాధీనం.**

**- 2 కార్లు, 2 ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం.**



ప్రజా భూమి ప్రతినిధి పుత్తూరు.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జూదం, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పుత్తూరు మండలం కేబీఆర్ పురం గ్రామ పరిధిలోని సెలంకొండ కొండ ప్రాంతంలో జూదం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు,నిన్నటి దినం సాయంత్రం సుమారు 6:00 గంటలకు పుత్తూరు ఎస్ డీపీవో ఆధ్వర్యంలో, డ్రోన్ కెమెరా సహాయంతో పుత్తూరు అర్బన్ పోలీస్ సిబ్బంది జూద స్థావరాన్ని గుర్తించి దాడి నిర్వహించారు. పోలీసుల దాడిలో జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,02,570/- నగదు, 2 కార్లు, 2 ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో 1. బెనర్జీ -- రైల్వే కోడూరు, 2. దేవేంద్రన్ -- తిరువల్లూరు, 3. పి.కె. మురళి -- పల్లిపట్టు, 4. సి. సునీల్ గవాస్కర్ -- కేబీఆర్ పురం ఉన్నారు. పోలీసులు దాడి నిర్వహిస్తున్న సమయంలో అక్కడ ఉన్న మరికొంతమంది వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. పరారైన వారిలో మహేష్, పొన్నుస్వామి, సంజయ్, సైమన్, సుధాకర్, మోహన్‌రాజ్‌తో పాటు తమిళనాడు రిజిస్ట్రేషన్ గల స్విఫ్ట్ కారు యజమాని ఉన్నారు. పరారైన వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, వారిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో జూదం, పేకాట, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బ్రహ్మోత్సవాల భద్రతలో భాగంగా తిరుమల బాలాజీ నగర్‌లో నాఖాబందీ తనిఖీలు

**670 ఇళ్ల తనిఖీ.. గుర్తింపు కార్డులు లేని 27 మంది అదుపులోకి**



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

రాబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతా చర్యలను ముమ్మరం చేస్తూ బాలాజీ నగర్‌లో ఉదయం 5 గంటల నుంచి 8.30 గంటల వరకు నాఖాబందీ తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో, డీఎస్పీ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, బాంబ్ డిస్పోజల్, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 70 మంది సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. మొత్తం 670 ఇళ్లను తనిఖీ చేసి, సరైన గుర్తింపు కార్డులు లేని 27 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. 160 వాహనాలను తనిఖీ చేసి రూ.41,380 పాత చలానాలను రికవరీ చేయడంతో పాటు గుర్తింపు లేని మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లలో టీటీడీ అనుమతించిన వ్యక్తులే నివసిస్తున్నారా, కొత్తగా ఎవరైనా వచ్చారా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. అపరిచితులకు ఇళ్లు అద్దెకు ఇవ్వవద్దని, పనిలోకి తీసుకునే ముందు వారి గుర్తింపు వివరాలు, నేర చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా టీటీడీ విజిలెన్స్‌కు సమాచారం అందించాలని కోరారు. బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసు, టీటీడీ యంత్రాంగానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి 10 రోజుల జైలు శిక్ష

**రూ 12,500 జరిమానా విధించిన నాయుడుపేట కోర్టు**



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లం జంక్షన్ సమీపంలో మద్యం సేవించి,అతివేగంగా,నిర్లక్ష్యంగా కంటైనర్ లారీ నడిపి ప్రజల ప్రాణాలకు,భద్రతకు ప్రమాదం కలిగించిన తమిళనాడు ప్రాంతానికి చెందిన డ్రైవర్ తియగ రాజన్ పై నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కేసును విచారించిన నాయుడుపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. మీనాక్షి సుందరి నిందితుడికి 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధించినట్లు నాయుడుపేట పట్టణ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై ఎం.శివ శంకరరావు లు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ ఎం. శివశంకరరావు లు మాట్లాడుతూ వాహన చోధకులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడిపినా,ట్రాఫిక్ నిబంధనలు పాటించుకున్నా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.వాహన సాధకులు వాహనం నడిపేటప్పుడు తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని సురక్షితంగా వాహనాన్ని నడపాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో చెవిరెడ్డి కుటుంబం



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయనస తీమణి చెవిరెడ్డి లక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి నూతన గృహ యజమానులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ తుడా చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గారు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు. నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

## -పి ఓ డబ్ల్యు జిల్లా కన్వీనర్ బి మమత

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గూడూరు లోని రిటైర్డ్ అధికార భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి. మమత మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన గూడూరు రిటైర్డ్ అధికార భవనంలో ప్రగతిశిల మహిళా సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని ఆమె తెలిపారు. ఆ మహాసభకు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ శీలం ఏసమ్మ , కామ్రేడ్ పి.అనసూయ , అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి యూ. గనిరాజు , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డిపి పోలయ్యలు పాల్గొంటారు అని మమత తెలిపారు. కావున జిల్లా లోని మహిళలు ఆ మహాసభలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆమె మహిళ లోకానికి విజ్ఞప్తి చేసారు.దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక



దాడులు, అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా గత ఐదు దశాబ్దాలుగా పోరాడుతున్నది. సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా, స్త్రీ - పురుష సమానత్వం కోసం, సమాన పనికి, సమాన వేతనం కోసం ఉద్యమిస్తున్నది. దోపిడీ, పీడన లేని సమాజం కోసం జరిగే పోరాటాలలో తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా మహిళా, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలను పి ఓ డబ్ల్యు నిర్వహిస్తున్నదన్నారు. ఈ క్రమంలో మహిళా ఉద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేసుకునేందుకు పి ఓ డబ్లు జిల్లా ప్రథమ మహాసభను 2026 ఆగష్టు 31న గూడూరు, మహిళా అమరవీరుల ప్రాంగణం (రిటైర్డ్ అధికారుల భవనం) లో నిర్వహించడం జరుగుతోందన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రతి నెలా మహిళలకు 1500/-రూ.లు జమ చేస్తామనే హామీ ఎండమావిగానే మిగిలిపోయిందన్నారు. పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యప్రజలు విలవిలలాడుతున్నా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు అన్నారు. చివరకు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందామని రాష్ట్ర ప్రభుత్వమే ఒప్పుకోవలసివచ్చిందన్నారు. పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మ హత్యలు విలయతాండవం చేస్తున్నా పాలకులకు ఏ మాత్రం పట్టడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం మహిళా సమస్యలపై ఉద్యమించడమే కాకుండా దళిత, ఆదివాసి, పీడిత ప్రజల పోరాటాలకు అండగా నిలబడుతుందన్నారు. ప్రజాస్వామిక పోరాటాలకు చేయూతనిస్తున్నదన్నారు. సామ్రాజ్యవాద, బడా భూర్జువా, బడా భూస్వామ్య వ్యవస్థను నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా కూల్చటంతో మాత్రమే పీడిత ప్రజానీకానికి, మహిళా లోకానికి విముక్తి లభిస్తుంది అన్నారు. ఆ వెలుగులో మహిళా లోకం ఉద్యమించాలి. జిల్లా వ్యాప్తంగా మహిళా ఉద్యమ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రథమ మహాసభను 2026 ఆగష్టు 31న, (మహిళా అమరవీరుల ప్రాంగణం) రిటైర్డ్ అధికారుల భవనం, గూడూరులో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు ఆ మహాసభలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు పి.ఇంధిరమ్మ, కె. భవాని, గడ్డం జయమ్మ,శంకరమ్మ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో నూతన క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ విధానంపై మండలరేషన్ డీలర్లుఆందోళన.!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: సెప్టెంబర్ నుంచి రేషన్ షాపులలో క్యూఆర్ కోడ్ స్కానింగ్ నూతన విధానాన్ని పునఃసమీక్షించి, డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు అమలును నిలిపివేయాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ దివాకర్‌కు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. కొత్త విధానం ప్రకారం రేషన్ షాపుకు బియ్యం బస్తాలు చేరిన సమయంలో ప్రతి బస్తాపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్టాక్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని డీలర్లు తెలిపారు.బియ్యం పంపిణీ సమయంలో కూడా ప్రతి రెండు బస్తాలకు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఈ-పోస్ యంత్రంలో నమోదు చేయాల్సి రావడంతో అదనపు పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది రేషన్ డీలర్ల వద్ద ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు అందుబాటులో లేకపోవడం, ఉన్న ఫోన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో కొత్త విధానం అమలులో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.ముఖ్యంగా చంద్రగిరి మండలంలోని గంగుడుపల్లి, భీమవరం, కొండిరెడ్డికండ్రిగ తదితర గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయ ని, అక్కడ క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ప్రక్రియ సక్రమంగా సాగడం కష్టమని డీలర్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం స్టాక్ పాయింట్ల వద్దే క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ప్రక్రియను పూర్తిచేసి, రేషన్ షాపులకు బియ్యం చేరే సమయానికి స్టాక్‌ను డిజిటల్‌గా నమోదు చేసి ఇవ్వాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరారు.స్టాక్ పాయింట్ల వద్ద బరువు, తరుగు తదితర సమస్యల కారణంగా ఇప్పటికే ప్రతి నెలా సుమారు 100 నుంచి 300 కిలోల వరకు బియ్యం నష్టం వాటిల్లుతోందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. 50 కిలోల బస్తాల వారీగా క్యూ ఆర్ కోడ్ ఆధారంగా స్టాక్ నమోదు చేస్తే, స్టాక్ పాయింట్ల వద్ద ఏర్పడే బరువు, తరుగు వంటి సమస్యలకు కూడా రేషన్ డీలర్లనే బాధ్యులను చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ ఇబ్బందులు, అదనపు పని భారం, స్టాక్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిగణనలోకి తీసుకుని క్యూ ఆర్ కోడ్ విధానంపై సమగ్రంగా పునఃసమీక్ష చేయాలని రేషన్ డీలర్లు విజ్ఞప్తి చేశారు.డీలర్లకు అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించి, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించిన అనంతరం మాత్రమే నూతన విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, కమిటీ సభ్యులు, మండలంలోని పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## అమరావతి ఛాంపియన్‌షిప్‌లో కబడ్డీ పోటీలను వీక్షించిన తిరుపతి జిల్లా కలెక్టర్ , శాప్ చైర్మన్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి తిరుపతిలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్ శాప్ చైర్మన్ రవి నాయుడు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ భూపతి నాయుడు వీక్షించారు. అనంతరం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న అండర్-17 బాలుర విభాగంలో శ్రీకాకుళం--పల్నాడు, బాలికల విభాగంలో శ్రీ సత్యసాయి--శ్రీకాకుళం, అండర్ - 23 మహిళల విభాగంలో శ్రీకాకుళం వర్సెస్ అనంతపురం ఫైనల్స్ లో తలపడనున్న జిల్లాల జట్ల క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్, శాప్ చైర్మన్ రవి నాయుడు పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, యువత క్రీడల్లో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఇంత చక్కగా అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్న శాప్ చైర్మన్ రవి నాయుడు గారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. క్రీడాకారులకు నాణ్యమైన వేదిక కల్పించడంతో పాటు, రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, శాప్ చైర్మన్‌లు క్రీడాకారులతో ముచ్చటించి, పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## ఎమ్మార్పీఎస్ బి.ఎన్. కండ్రిగ మండల అధ్యక్షుడిగా దువ్వూరు మణి ఎంపిక




పజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా ఇన్‌చార్జి వరల్ల దేవదాసు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ బి.ఎన్. కండ్రిగ మండల అధ్యక్షుడిగా దువ్వూరు మణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఅలాగే మండల అధికార ప్రతినిధిగా మల్లారపు చైతన్యాన్ని ఎంపిక చేశారు. నూతన కమిటీ ఎంపిక సందర్భంగా నాయకులు వారికి అభినందనలు తెలియజేసి, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరల్ల దేవదాసు మాట్లాడుతూ మాదిగల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సంస్థను మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత నూతన నాయకులపై ఉందని పేర్కొన్నారు. మాదిగల హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల అమలు, సామాజిక న్యాయం సాధన వంటి అంశాల్లో ఎమ్మార్పీఎస్ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు దువ్వూరు మణి మాట్లాడుతూ, సంస్థ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకలాపాలను విస్తరించి, యువతను సంస్థలో భాగస్వామ్యం చేయడంతో పాటు మాదిగల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండల అధికార ప్రతినిధిగా ఎంపికైన మల్లారపు చైతన్యం మాట్లాడుతూ, సంస్థ బలోపేతానికి పూర్తి స్థాయిలో పనిచేస్తూ ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్పీ ఇన్‌చార్జి సత్తిగాడు, ఐత్యం సుధాకర్, ఎర్రమల్లి సాయి, ధారా శ్రీధర్, ధారా వెంకటేష్, జడ సుబ్రహ్మణ్యం, ధారా జ్ఞానశేఖర్, చంబెటి వెంకటసుబ్బయ్యతో పాటు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్కా చెల్లెల్లశీదరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.... టిడిపి సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి పూతలపట్టు నియోజకవర్గం, ఆగస్టు 28రోజు న అన్నా చెల్లెలు ఎంతో పవిత్రంగా భావించే రాఖీ పండుగ సందర్భంగా అక్కాచెల్లెల్లు అందరికీ పూతలపట్టు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు మరియు జై షెల్టర్స్ అధినేత మోతుకూరి సోమశేఖర్ నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ సందర్భంగా సోమశేఖర్ నాయుడు సహకారంతో జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో మరియు రాష్ట్ర నాయకులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐరాల మండల కేంద్రంలో ఐరాల,చిత్తూరు పరిసరాల్లోని కోలాటం గ్రూప్ లకు చెందిన దాదాపు 50 మంది పైగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మహేష్ స్వేరో మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నా చెల్లెళ్ళు జరుపుకునే అత్యంత పవిత్రమైన రోజు అని,ఈ వేడుక అందరి జీవితంలో ముఖ్యంగా అన్నా చెల్లెళ్ళ జీవితాల్లో చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా సోమశేఖర్ నాయుడు అక్కా చెల్లెల్లు అందరికీ చీరలు బహుమతిగా అందించడం ప్రత్యేకంగా అభినందనీయమని,వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోలాటం గ్రూప్ నకు చెందిన మహిళలు మాట్లాడుతూ తమకు రాఖీ పండుగ సందర్భంగా చీరలు బహుమతిగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని సోదరుడు సోమశేఖర్ నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు రవి,జనసేన పార్టీ యువ నాయకులు అజిత్ శ్రీరాముల,ఐరాల,చిత్తూరు కోలాటం గ్రూప్ సభ్యులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు 2026

### ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు



ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం, 41 వ జాతీయ నేత్రదాన పక్షుషాలు 2026 సందర్భంగా బంగారుపాలెంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఏ. వెంకటసుబ్బయ్య, వైస్ ప్రిన్సిపాల్ పి. లక్ష్మణుడు, పి ఈ టి అరుణ్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది, ఏ ఎన్ ఎం ఎం. ప్రసన్న వైద్య సిబ్బంది ఎంపీ. మధుసూదన్, ఆప్తాలమిక్ ఆఫీసర్ చిత్తూరు ఎం ఎల్ హెచ్ పి కె. దిలీప్, ఏ ఎన్ ఎం ఆర్ అమ్ములు, మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

### ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి వారి తత్వమసి సేవా సమితి (రాజూమూరా) ఆధ్వర్యంలో ఈరోజు మన శ్రీకాళహస్తి పట్టణంలో వేడాం రోడ్డు, నంది హిల్స్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి సతీమణి వాణి రెడ్డి బియ్యపు అలాగే వీరితో పాటు శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్త మండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అనంతరం బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆ దేవాది దేవుడు మణికంఠ స్వామి వారిని మనం ఎంతగానో నమ్మి



మనందరం ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి వారి దీక్షను మండల కాలం తీసుకుని భక్తిశ్రద్దలతో పూజలు చేస్తాము, కానీ ఎన్నో సంవత్సరాల నుండి మన శ్రీకాళహస్తిలో అయ్యప్పస్వామి వారి దేవస్థానం కోసం అయ్యప్ప స్వామి వారి భక్తులు, మేము, ప్రజలు చూసారు, ఈరోజు స్వామి వారే ఈ దేవాలయాన్ని పూర్తి చేయడంలో ఆ కమిటీ సభ్యుల సంకల్పం నేటితో నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది, స్వామి వారి ఆశీస్సులు అందరి పైన ఉండాలి అందరికి ఆయురారోగ్యాల ప్రసాదించాలి అని ఆ అయ్యప్ప స్వామి వారిని కోరుకుంటున్న. అలాగే అయ్యప్ప స్వామి వారి దేవాలయ నిర్మాణానికి తోడ్పడిన దాతలకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను, ఈ అఖండ దేవాలయ నిర్మాణనికి కష్టపడినటువంటి శ్రీకాళహస్తి అయ్యప్ప స్వామి వారి కమిటీ సభ్యులకు ఎందుకంటే మీ అడుగులే, మీ సంకల్పం ఈరోజు ఇంత పెద్ద దేవాలయంకు భక్తుల కోరిక నెరావేర్చినందుకు నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ దేవాలయ అభివృద్ధికి ఏలాంటి సహాయ సహకారాలు నా యొక్క సహాయం ఉంటుందని తెలియచేస్తున్న. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు సాధన మున్నా రాయల్, పగడాల రాజు, మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ సూర సురేష్, మునికృష్ణ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, అట్ల రమేష్, ఆర్కాడు శంకర్, మొగరాల గణేష్, సోషల్ మీడియా ఇంఛార్జి జయకృష్ణ రెడ్డి, పఠాన్ ఫరీద్, జీవీకే రెడ్డి, గుణశేఖర్, నారాయణ, యుగంధర్ పసల,బావాజీ యాకుబ్, మరయూ తదితరులు పాల్గొన్నారు

# అక్కాచెల్లెళ్ల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి: మంత్రి కందుల దుర్గేష్

### మహిళా మణులందరికీ రక్షా బంధన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి. ఎక్కడికి వెళ్లినా తెలుగు ఆడపడుచులు చూపే ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరవలేనివని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రక్షా బంధన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. శుక్రవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పర్యటనకు విచ్చేసిన మంత్రి దుర్గేష్ కి స్థానిక శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ఘనస్వాగతం పలికి మంత్రికి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజయశ్రీ దంపతులు మంత్రి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మంత్రి దుర్గేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... మహిళల భద్రత, వారి సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో మహిళల పురోగతికి, సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



# కొణిదెల నాగబాబు కి శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి పూతలపట్టు, ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా కొణిదెల నాగబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, మంగళగిరి అరణ్య భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య . ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పుల ప్రభాకర్ , యాదమరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుమార్ , శ్రీరంగరాజపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిరంజీవి పాల్గొన్నారు.

నాగబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీకాళహస్తిలో తొలి అయ్యప్ప స్వామి ఆలయం- భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ శ్రీకాళహస్తి పట్టణంలో మొట్టమొదటి ఓం శ్రీ హరి హర సుత శ్రీ ధర్మశాస్త్ర నూతన అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం పూర్తయిన సందర్భంగా, ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మరియు కుంభాభిషేక మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శబరిమల పందలరాజవంశస్థులు సురేష్ వర్మ , శబరిమల మాజీ మెల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరం నంబూద్రి విచ్చేసి, వేద మంత్రోచ్చారణల మధ్య అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో కుంభాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి భక్తులతో సందడిగా మారింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని శబరిమల అయ్యప్ప స్వామి వారి "తత్వమసి" సేవా సమితి (రిజిస్ట్రేషన్ నం. 74/2026) -- రాజూమూరా కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

## ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కలిసిన కొట్టేసాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ఈరోజు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేసి స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కుమార్, పర్వతాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నాలుకల పై జీవించిన కవి అన్నమయ్య..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: సామాన్య ప్రజల నాలుకలపై జీవించిన కవి తాళ్ళపాక అన్నమయ్య అని డాక్టర్ కరణం శ్రీనివాసులు రెడ్డి అన్నారు.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పాకాల తెలుగు విభాగం మరియు అన్నమాచార్య ప్రాజెక్టు,తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో అన్నమాచార్య సంకీర్తనలు,శ్రీ వేంకటేశ్వర వైభవము అను అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు.అణగారిన వర్గాలకు ఆలయ ప్రవేశం,స్త్రీ విద్యకు ప్రోత్సాహం,భగవంతునిలో సామాన్యుని,సామాన్యుడిలో భగవంతున్ని దర్శించి అన్నమయ్య ప్రజా కవి అయ్యారని తెలిపారు.ఆత్మీయ అతిథి డాక్టర్ చెన్నకేశవులు అన్నమయ్య సంకీర్తనల్లోని భావసౌందర్యం మనసును రంజింపజేస్తుందన్నారు.మనుషులకు శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని దానికి సంగీత,సాహిత్యాలు చాలా ఉపకరిస్తాయన్నారు.కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సుజాత అన్నమయ్య సంకీర్తనల్లో శరణాగత భక్తి ప్రధానంగా కనిపిస్తుందన్నారు.అన్నమయ్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ సి.లత అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా 150 పైగా జాతీయ,అంతర్జాతీయ సదస్సులను నిర్వహించినట్లు తెలిపారు.సదస్సు సంచాలకులు డాక్టర్ ఈశ్వరబాబు మారుతున్న కాలంలో అన్నమయ్య సంకీర్తనల విశిష్టతను నేటి తరానికి అందించే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ హరినాయుడు,విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాషా,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ కుమార్, అధ్యాపకులు నరసింహులు, వాసు, రాజీవ్ బాబు, రమ్యజ్యోతి, నాగరాజు, దివ్య,సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ గురుకులం నందు రాఖీ పండుగను నిర్వహించిన మయూరి శ్యామ్ యాదవ్..



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
ఆగస్టు నెలలో జన్మించిన 8 మంది విద్యార్థులకు సామూహిక జన్మదినాలు జరిపి బారీ కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన మయూరి శ్యామ్ యాదవ్.... నెల్లూరు జిల్లా గూడూరు శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు జీవన్దాన్ అవయవ దాన డోనార్ డాక్టర్ బంది శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్ ) దాతృతమ్తో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల( మినీ గురుకులం ) నందు రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులు అందరూ తోటి పిల్లలతో కలిచి రాఖీలు కట్టుకొని సంతోషంగా ఉండాలని తెలుపుతూ మిఠాయిలు పంచి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేచిన మయూరి శ్యామ్ యాదవ్ ......ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన హెడ్మాస్టర్ కె.వి .రజనికుమారి ,ఉపాధ్యాయునులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ . ఆ తదుపరి మయూరి శ్యామ్ యాదవ్ దాతృతంతో ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 8 మంది విద్యార్థునులతొ బారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మయూరి శ్యామ్ యాదవ్....
మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు మా తల్లిదండ్రులు దివంగత బంది కృష్ణయ్య బంది వనమ్మ దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాఖీ పండుగను ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలు అందరూ ఈ రాఖీ పండగను జరుపుకొంటారు ఆ భాగంగానే ఈ మినీ గురుకులం నందు కూడా ఈ రాఖీ పండుగను జరిపి మీరు అందరూ కూడ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో రాఖీ పండుగను నిర్వహించానని అన్నారు. ఏదైనప్పటికీ ఏదైనప్పటికీ భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థాయికి రావాలంటే విద్యే ఏకైక మార్గమని అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్ ,మినీ గురుకులం హెడ్ మాస్టర్ కె వి రజని కుమారి, నాన్ టీచింగ్ స్టాఫ్, ఉపాధ్యాయునులు, విద్యార్థులునులు పాల్గొన్నారు.

## ఈ నెల 29, 30న స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహణ

### 167 వ నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించనున్నామని 167-నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈనెల 29,30 వ తేదీల్లో 167- తిరుపతి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే నోటీసు అందుకున్న వారు షెడ్యూల్ డేట్ కన్నా ముందే విచారణకు హాజరి తగు పత్రాలను అందజేయవచ్చునని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (రా×=)లో భాగంగా క్లైములు మరియు అభ్యంతరాల్ని స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు మరియు సూపర్వైజర్స్ ఖచ్చితంగా పాల్గొనాలని, లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గూడూరు ఎమ్మెల్యే బ్లాక్మెయిల్ చేయమంటే నేను చేశా 70% వాటా అతనిది 30 నాది పుష్ప టైపు అన్న పల్లె కోటేశ్వరరావు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
నీ చెంచాల ఉడత బెదిరింపులకు మేము భయపడము. నాకు శత్రువులు ఎవరూ లేరు నన్ను వాడుకుని ఎలక్షన్ లో పంచేపించుకుని మోసం చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ మాత్రమే నాకు ఏం జరిగినా అతని బాధ్యత వహించాలి. రౌడీ షీటర్లకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఎమ్మెల్యే కార్యాలయం గూడూరులో రౌడీ షీటర్లను పెంచి పోషిస్తున్నది అతని అని చెప్పకనే చెప్పిన పల్లె కోటేశ్వరరావు. మేము పనబాక శిష్యులము రాష్ట్రం విడిపోయిన తరువాత మేము కూడా అతనితో విడిపోవలసి వచ్చింది మా నిజాయితీ వాళ్ళకి తెలుసు అని మీడియా సమావేశంలో పల్లె కోటేశ్వరరావు. అసలు గూడూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు పల్లె కోటేశ్వరరావు మధ్య ఎందుకు ఇంత వివాదాన్ని సృష్టిస్తుంది మాట్లాడిన వాళ్ళు ఎమ్మెల్యే దగ్గర రోజు కూలీకి పనిచేస్తున్నారా మరి ప్రతిపక్షంలో శాసనసభ్యులు ఉన్నప్పుడు ఎస్సీ సెల్ గూడూరు పట్టణ అధ్యక్షులుగా మళ్లీ కోటేశ్వరావుని నియమించింది నిజం కాదా ఇప్పుడు శాసనసభ్యులు దందాలతో తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను వదిలేసాడా అతను బిజినెస్లకు ఎవరు అడ్డు వచ్చినా వాళ్ల మీద కేసులు పెట్టిస్తాడా ఇలా ఎన్నో ఆరోపణలు గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ గురించి గూడూరులో చెక్కర్లు కొడుతున్నాయి మైనింగ్ మాఫియా కి అండగా ఉంటూ కోట్ల రూపాయలు దండుకున్నాడని టౌన్ పరిధిలో మున్సిపల్ పర్మిషన్లు కావాలి అంటే అతని సొంత షాపులో మెటీరియల్ కొనకపోతే పర్మిషన్లు ఈరని ఎక్కడ భూములు అమ్ముకున్నా అతని కార్యాలయానికి కమిషన్లు రావాలని ఎవ్వరూ రూపాయి సంపాదించిన ఆ రూపాయిలో వాటా నాకు అందాలని దానికి మండలానికి కొందరిని ఎంచుకొని వారి చేత ఈ దండాలు చేపిస్తున్నాడని గూడూరు నియోజకవర్గంలో మాట్లాడుకుంటూ ఉన్నారు ఇప్పుడు ఆ విషయాన్ని పల్లె కోటేశ్వరరావు బయట పెట్టినట్లు అయింది మీడియా సమావేశంలో మాట్లాడిన వాళ్ళందరూ రోజు కూలీలుగా ఉండే వారేనని రౌడీ షీటర్లతో నన్ను ఈ విధంగా మాట్లాడించడం ఎమ్మెల్యేకు తగదని పల్లె కోటేశ్వర ఆవేదన వ్యక్తం చేశారు

## తిరుపతి విమానాశ్రయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ఘన స్వాగతం





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శుక్రవారం తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి విమానాశ్రయంలో అయ్యన్న పాత్రుడికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి, అభివృద్ధి, ప్రజా సంక్షేమ అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి జేబీ శ్రీనివాస్, మక్కి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ బంధన్ వేడుకలు!



నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షురాలు లిఉషారాణి ట్రస్ట్ జాతీయ అధ్యక్షులకు రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తోడబుట్టిన బంధానికే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం, దేశ

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
జాతీయ అధ్యక్షులకు రాఖీ కట్టి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షురాలు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాఖీ బంధన్ వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. నెల్లూరు జిల్లా మనుబోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా ఈ ప్రత్యేక కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది. ఈ పవిత్ర సందర్భమున డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధి కోసం పరితపించే నాయకుల మధ్య ఉన్న ఆత్మీయతకు ఈ వేడుక ప్రతీకగా నిలిచింది. ప్రత్యేక విశేషం:లి విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాల వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా భావితరాలకు సేవా మరియు సాంప్రదాయాల విలువలు తెలియజేప్పినట్లు అయింది.
ట్రస్ట్ సభ్యుల మధ్య సమైక్యతను, పరస్పర సహకారాన్ని ఈ వేడుక మరింత ఇనుమడింపజేసింది. "సమాజంలో మానవత్వాన్ని భావితరాలకు అబ్దుల్ కలాం ఆశయాలను అందించే దిశగా మహిళా నాయకురాలు ఉషారాణి గారు చేపట్టిన ఈ రాఖీ బంధన్ వేడుక కేవలం పండుగ వేడుక మాత్రమే కాదు, అదొక సామాజిక చైతన్యానికి ప్రతీక."ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడంలో ఉషారాణి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ రాఖీ బంధన్ వేడుక ట్రస్ట్ సభ్యులందరిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు.

## ఏర్పేడు మండల సర్వేయర్ పై పలు అభియోగాలు పట్టించుకోని అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
ఏర్పేడు మండలంలో పనిచేస్తున్న మండల సర్వేర్ పనితీరుపై పలు రకాలు అవియోగాలున్నప్పటికీ ఆయన గత కొన్ని సంవత్సరాలుగా ఈ మండలంలోని విధులు నిర్వహిస్తుండగా పూర్తిగా ఈ మండలంపై పట్టు సాధించి కొంతమంది నాయకులు ను కూడగట్టుకుని పేదవాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో మండల సర్వేయర్ పై ప్రజల నుంచి వ్యతిరేకత ఏర్పడుతున్న ఇదే మండలంలో పనిచేస్తున్నటువంటి కొంతమంది ఉద్యోగులు ఈయనకు వంత పాడుతూ నిరంతరం పేద ప్రజలు జీవితాలతో ఆటలాడుకుంటూ మాపైన ఎన్ని కథనాలు ప్రచురించిన ఏ పేపర్ లో వార్త రాసిన నన్ను ఏమీ చేయలేరన్న ధీమాతో ఈయన వ్యవహార శైలి ఉండడంతో మండలంలోని ప్రజలు బాధాకరం వ్యక్తం చేస్తున్నారు.
ఏర్పేడు మండల సర్వేర్ అనుకుంటే సబ్ డివిజన్లో లేనిదాని కూడా సబ్ డివిజన్ చేయగలడు.
ఇటీవల కాలంలో ఒక ఊరికి సంబంధించిన భూమి విషయంలో ఈయన పూర్తిగా జోక్యం చేసుకొని సబ్ డివిజన్ లేకుండా ఉన్నదానిని 15 రోజులు కాకు మునుపే సబ్ డివిజన్ అయినట్లుగా చూపిస్తున్నారని భూ యజమాని వాపోతున్నాడు. ఇటువంటి అధికారులు ఉన్నన్ని రోజులు మండల ప్రజలు ఇబ్బంది పడాల్సిందేనని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు.
ఈయన దగ్గరకు వచ్చిన ప్రతి పనికి ముడుపులు చెల్లించవలసిందే. గత ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ ప్రభుత్వంలో కూడా ఈనే పనిచేస్తున్నాడు కాబట్టి ఈయనకి ప్రతి నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇదే క్రమంలో ఈయనతో పాటు మరో ఇద్దరు మండలంలో పనిచేసే ముఖ్య ఉద్యోగులు ఆయనతో చేతులు కలిపి పేదవాళ్ల రక్తాన్ని జలగల తాగుతున్నారని ఇలాంటి అధికారులు వలన కొంతమంది సత్ప్రవర్తన కలిగిన అధికారులకు కూడా చెడ్డపేరు వస్తుందని ఇలాంటి వ్యక్తుల్ని తక్షణమే బదిలీ చేయించి తద్వారా ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.
ఏర్పేడు మండల సర్వేర్ హరిప్రసాద్ తలుసుకుంటే ఎంతటి పేదవాడైనా ధనికుడవుతాడు.... ఎంతటి మహారాజు అయినా పేదవాడ అవ్వాల్సిందే....
ఒక మండల సర్వేర్ అంటే మండలంలో అన్ని పంచాయతీలు కలిపి అందరు భూములకు మండల సర్వేయర్ గొప్ప బాధ్యతాయుతంగా ఉండే పదవి అలాంటి ఉన్నత బాధ్యతలను చేపట్టినటువంటి ఏర్పేడు మండల సర్వేరు హరిప్రసాద్ మాత్రం దానికి విరుద్ధంగా నిబంధనలను తుంగలో తొక్కి బదిలీపై వచ్చిన ప్రతి తాసిల్దారుని ఈయన గత కొన్ని సంవత్సరాలు ఇక్కడే తిష్ట వేసి ఉన్నాడు కాబట్టి తాసిల్దారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నాడని ఈయన బాధితులు అభిప్రాయపడుతున్నారు. ఈయన దగ్గరకు వచ్చిన బాధితులు ఈయన మీద ఎవరికైనా ఫిర్యాదు చేసినట్లయితే ఇక వారిపై కక్ష పెంచుకొని మరి వారి పనిని కాకుండా అడ్డుపడడంలో ఈయనకు ఈనే సాటి ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రజలను నానా తిప్పలు పెడుతున్న ఇలాంటి అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని మండల సర్వేయర్ బాధితులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులు మండల సర్వేయర్ పై చర్యలు తీసుకోకపోతే....

అన్ని ప్రజా సంఘాలను కూడగట్టుకొని ఈయన బాధితులు మండలం వద్ద ధర్నా నిర్వహిస్తామని అదేవిధంగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అప్పటికి న్యాయం జరగకపోతే మానవ హక్కుల కమిషన్ కూడా ఆశ్రయిస్తామని బాధితులు తెలియజేస్తున్నారు. ఏర్పేడు మండల తాసిల్దార్ రాజశేఖర్ మండలానికి వచ్చే ప్రజలు ప్రతి ఒక్కరికి ఏ పని మీద వస్తున్నారు. ప్రజలను క్షుణ్ణంగా విచారించి వారి యొక్క పనిని త్వరితగతిగా పూర్తి చేయమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ తాసిల్దార్ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల సర్వేయర్ తో పాటు మరో ఇద్దరు ముఖ్య ఉద్యోగులు కూడా ఉన్నారని వీరి పైన కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా వీరి బాధితులు కోరుకుంటున్నారు.

## ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ( ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్)

- 44ఎర్రచందనం కేసుల్లోని మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్.
- అతనితో పాటు మరో స్మగ్లర్ అరెస్టు.
- 7 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ( ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్) హెడ్ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ. పీ శ్రీనివాస్ మరియు ఆడిషనల్ ఎస్పీ జె. కులశేఖర్ గారి ఆధ్వర్యంలో శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు, ఎర్ర చందనం కేసులలో ముద్దాయిలుగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ బృందం, స్టేట్ ఇంటెలిజెన్స్ బృందం కు మరియు అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తపార ఫారెస్ట్ బీటు, పనాటూరు సమీపమునగల చిత్తూరు -- వేలూరు రోడ్డు నందు గల అండర్ బ్రిడ్జ్ సమీపమున వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా హ్యుండాయ్ కంపెనీకి చెందిన వెన్యూ వాహనము లో ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ ఉండిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక కారు, ఒక మోటార్ అపాచీ సైకిల్ తో సహా 07 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదుపులోకి తీసుకున్న వారిలో పలు జిల్లాల లో 44 కి పైగా ఎర్ర చందనం కేసు లలో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ ఉన్నాడు. ఎం.. తంజి, వయస్సు 35 సంవత్సరాలు, వా/ శీ మణి వెస్ట్ కొల్లైమేడు గ్రామం, కిలరసంపట్టు, వెల్లూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం కాగా అతనితో పాటు సెల్వం, వయసు 45 సం. తండ్రి. చిన్న కన్ను, ముట్నూటూరు గ్రామము. నాడానురు పోస్ట్, నమియంబట్టు పంచాయతి, జమునామత్తురు తాలుకా, తిరువన్నామలై జిల్లా, తమిళ నాడు రాష్ట్రం అను స్మగ్లర్ కూడా ఉన్నాడు. వీరి నుంచి 07 ఎర్ర చందనం దొంగలు, ఒక కారు ఒక మోటార్ సైకిల్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పై తెలిపిన ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్ గా చేసి ఎక్కువ మొత్తం లో డబ్బులకు బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని తమిళ కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలు గా చేసి వాటిని వాహనం లో తరలిస్తూ ఉంటారు. వీరి ద్వారా బెంగుళూరు, చెన్నై లలోని ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసు విచారణ లో తంజి పైన చిత్తూర్, తిరుపతి, అన్నమయ్య జిల్లాలలో సుమారు 44 కి పైగా కేసులు నమోదు అయినట్లు, వాటిలో ఇప్పటి వరకు అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నట్లు తెలిసినది. ఈ స్మగ్లింగ్ లో ఇతర ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు లో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ప్రకటించారు. ముమ్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ మరియు స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు కొనసాగుతుంది.

## స్వర్ణాంధ్ర విజన్ అమలులో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లదే కీలక పాత్ర

**విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, పి4, పిపిపిలపై సీఎం చంద్రబాబు సమీక్ష**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
స్వర్ణాంధ్ర విజన్ను క్షేత్రస్థాయిలో సమర్థ వంతంగా అమలు చేయడంలో నియోజ కవర్గ స్వర్ణాంధ్ర నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు అన్నారు. నియోజ కవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక వర్చువల్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, పి4, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ , పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (పిపిపి) పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎంయల్ఏ మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు ద్వారా ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికలు ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ కార్యక్రమాలపై సానుకూల అవగాహన పెంపొందించే దిశగా అధికారులు పనిచేయాలని తెలిపారు. తదుపరి సమీక్షా సమావేశాన్ని నవంబర్లో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ వర్చువల్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, కమీషనర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.జయకృష్ణ, అదనపు కమీషనర్ శారదా దేవి, అడిషనల్ కమీషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, నాలెడ్జి పార్టనర్ ప్రొఫెసర్ ప్రయాగ , నియోజకవర్గ విజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల సందర్శన। నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్
వధూవరుల కుటుంబాల ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ సందర్భంగా వధూవరుల తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా అనిపించింది.
వివాహ వేడుకలు – నూతన దంపతులు:
పొంగూరు, ఏర్పేడు మండలం:సంధ్య , సతీష్
నిర్మాణ రంగానికి చెందిన కుటుంబం నుంచి వచ్చిన సతీష్ ప్రస్తుతం తిరుపతిలో ఉద్యోగం చేస్తున్నారు.ముచ్చివోలు, శ్రీకాళహస్తి మండలం అంజని – సురేష్
రైతు కుటుంబానికిచెందిన సురేష్ ప్రస్తుతం ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేస్తున్నారు.
సూరవారిపల్లె, శ్రీకాళహస్తి మండలం మానస –తరుణ్
రైతు కుటుంబానికి చెందిన తరుణ్ ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు.
నూతన దంపతుల వైవాహిక జీవితం ప్రేమ, అన్యోన్యత, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

## 10 లీటర్ల నాటు సారా స్వాధీనం.. ఒక వ్యక్తి అరెస్ట్



ప్రజాభూమి, పులివెందుల
పట్టణంలోని కదిరి రోడ్డు, వెలమవారిపల్లె గ్రామ సమీపంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు విశ్వనాథ్ రెడ్డి, చెన్నారెడ్డి తెలిపారు. నాటు సారా తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో వారిపల్లె రింగ్ రోడ్డు సమీపంలో తనిఖీలు నిర్వహించామని,ఈ తనిఖీల్లో నగిరిగుట్టకు చెందిన సాతుపాటి శివకుమార్ నాటు సారా తరలిస్తుండగా గుర్తించి, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారాయి అమ్మడం, రవాణా చేయడం, తయారు చేయడం చట్టరీత్యా నేరమని, ఇది సమాజానికి హానికరమని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉంటే పులివెందుల ఎక్సైజ్ అధికారి చెన్నారెడ్డి సెల్ నెం. 9866609927 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఉపాధ్యాయులు బాలుకు శిక్షణ ధృవీకరణ పత్రం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
మండలంలోని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఫిన్లాండ్ టుర్కు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2026 జూన్ 12-16 మరియు ఆగస్టు 17-26 తేదీలలో నిర్వహించబడిన 'త్రూ జాయ్ అండ్ ప్లే' బాల్యదశ మరియు ప్రాథమిక విద్యలో వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం ధృవీకరణ పత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా కమీషనర్ తమీమ్ అన్సారియా సువి పువోలక్కా ,ప్రాథమిక విద్యా విభాగ ప్రధానాచార్యులు, రౌమా టీచర్ ట్రైనింగ్ స్కూల్, టుర్కు విశ్వవిద్యాలయం,సారీ ఐసోక్యోటో సింజోయ్అంతర్జాతీయ అభివృద్ధి మేనేజర్ (బాల్యదశ విద్య మరియు సంరక్షణ), విద్యా విభాగం, టుర్కు విశ్వవిద్యాలయం పాల్గొన్నారు .

# భార్యపై అనుమానం.. కిరాతకంగా హత్య...

## కోటపోలూరు మహిళ సంధ్య హత్య కేసులో భర్త శ్రీనివాసులు అరెస్ట్.

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కోటపోలూరు అంబేద్కర్ నగర్ లో భార్యపై అనుమానంతో ఆమెను దారుణంగా హత్య చేసిన భర్తను సూళ్లురుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. సూళ్లురుపేట మండలం కోటపోలూరు గ్రామానికి చెందిన పనబాక శ్రీనివాసులు తన భార్య పనబాక సంధ్యను హత్య చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 186/2026, భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 85, 103(1) కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేశారు.

మద్యానికి బానిసై.. భార్యపై అనుమానం.
పోలీసుల వివరాల ప్రకారం.. కోటపోలూరు గ్రామానికి చెందిన పనబాక శ్రీనివాసులు, సంధ్యకు సుమారు 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి తిరుమల (12), చంద్రిక (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.




శ్రీనివాసులు మద్యానికి బానిసై భార్యపై అనుమానం పెంచుకుని గత కొంతకాలంగా ఆమెతో తరచూ గొడవ పడుతూ వేధింపులకు గురిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంధ్య సుమారు మూడు నెలల క్రితం తన తల్లిదండ్రులు నివసించే కారిజాత గ్రామానికి వెళ్లినట్లు పేర్కొన్నారు.

లాడ్జిలో గది తీసుకుని.. పథకం ప్రకారం.
భార్యపై ఉన్న అనుమానంతో ఆమెను ఎలాగైనా హత్య చేయాలని శ్రీనివాసులు ముందుగానే పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సూళ్లురుపేటలోని ఆర్కే లాడ్జిలో గత కొన్ని రోజులుగా గది తీసుకుని భార్యను అక్కడికి రప్పించేందుకు అవకాశం కోసం వేచి ఉన్నట్లు వెల్లడించారు. పథకం ప్రకారం ఆగస్టు 25వ తేదీ రాత్రి సంధ్యతో మంచిగా మాట్లాడి ఆమెను లాడ్జికి పిలిపించుకున్నాడు. అక్కడ ఆమెతో గొడవపడి కొట్టేందుకు ప్రయత్నించగా లాడ్జి సిబ్బంది గమనించి అక్కడ గొడవ చేయకుండా వెళ్లిపోవాలని సూచించినట్లు పోలీసులు తెలిపారు.

పొలాల వద్దకు తీసుకెళ్లి దారుణ హత్య.
అనంతరం శ్రీనివాసులు సంధ్యను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని కోటపోలూరు సమీపంలోని పుచ్చ కాలువ పొలాల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మరోసారి ఆమెతో గొడవపడి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. సంధ్యను కింద పడేసి గొంతుపై కాలుతో తొక్కి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఆగస్టు 26వ తేదీ ఉదయం సుమారు 6 గంటల సమయంలో మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు విషయం గుర్తించేలోపే శ్రీనివాసులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వివరించారు.

నిందితుడి కోసం గాలింపు.. చివరకు అరెస్ట్.
విషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో సూళ్లురుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితుడి కోసం గాలింపు చేపట్టి అరెస్టు చేశారు.

# ఇథనాల్ పెట్రోల్ తో దోపిడి చక్కెర ఉల్లి ధరలతో నిలు వు దోపిడీ

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

ప్రజా భూమి, కడప సిటీ:
శుక్రవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశ శీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ మా ట్లాడుతూ కేంద్రంలోని ప్రధా ని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని సీఎం చంద్రబా బు నాయుడు ప్రభుత్వం ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాని నరేం ద్ర మోడీ ప్రభుత్వం ఇథనల్ పెట్రోల్తో ప్రజల నుంచి డ బ్బులు దండుకుంటుందని ఆరోపించారు. మరోవైపు కిలో చక్కెర ధర నలభై ఐదు రూపాయల నుంచి డెభయి రూపాయలకు పెరిగిందన్నా రు.అంతే కాకుండా ఉల్లి ధర ఒక కిలో పదనాలుగు నుం డి అరవై రూపాయలకు పై గా పెరిగింది. పర్యవసానశీ గా ప్రజలు పెరిగిన ధరలతో నిలువు దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. ఇథనాల్ పెట్రోల్




తయారు చేసేందుకు దేశంలో వి రివిగా పండిన చెరుకును వినియోగించడం వల్ల చక్కె ర కొరత తీవ్రమైందన్నారు. ఇ 20 పెట్రోల్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు నితిన్ గట్కరి,సీఎం చంద్ర బాబు ప్రజలు ప్రజలను దోచుకుంటున్నారన్నారు. చక్కెర ఉత్పత్తికి వినియోగి శీచాల్సిన చెరుకును కేవలం ఐ పెట్రోలుకు మళ్ళించడం వల్ల ప్రజలకు చక్కెర కూడా లభ్యత కాకుండా కరువైంద న్నారు మరోవైపు సామాన్య ప్రజలకు ఉల్లి కిలో 70 రూ పాయలకు పెరిగిందన్నారు. ఈ విధంగా కేంద్ర,రాష్ట్ర డ బుల్ ఇంజిన్ సర్కా లు ప్ర జలను ఆర్థికంగా నడ్డి విరు స్తున్నాయన్నారు.దౌర్భాగ్యపు పరిపాలన చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు ప్రజలకుసమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హాయంలో చౌకగా లభించే వస్తువుల ధరలు పెరగడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యుడు దుర్భర జీవితం జీవిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వాలు ధరలను అదుపు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, డిసిసి ప్రధాన కార్యదర్శి సుధాకర్, కేకేసి చైర్మన్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు హమీద్, రఫీ ఖాన్, జహ్వార్, తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో వైభవంగా చండీ హోమం

## పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు -- భక్తులకు అమ్మవారి ప్రసాదాల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి నగర ప్రజల ఇష్టదైవంగా, గ్రామదేవతగా కొలువుదీరిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. శక్తి స్వరూపిణిగా భక్తులచే ఆరాధించబడే గంగమ్మ తల్లి దుష్టశక్తులను సంహరించి భక్తులను కాపాడే అమ్మవారిగా ప్రసిద్ధి చెందారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా పౌర్ణమి రోజున అమ్మవారికి నిర్వహించే ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొంటే అమ్మవారి కృప, ఆశీస్సులు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించిన చండీ హోమంలో శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్ బి. శ్రీధర్ వర్మ, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. చండీ హోమం అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది, పాలకమండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. గంగమ్మ తల్లి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# అల్లు అర్జున్ అభిమాని పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ఐరాల
అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఐరాల మండల వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్ అధ్వర్యం లో అల్లు అర్జున్ అభిమాని నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు గణంగా నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమం లో సూర్య, రోహిత్, రాకేష్, అఖిల్, వరుణ్, మహేష్ ,వెంకటేష్ తధితరులు పాల్గొనడం జరిగినది



# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

## -వేణురెడ్డికి రాఖీలు కట్టిన మహిళా నాయకురాళ్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డికి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు సిద్ధగంగమ్మ, 12వ వార్డు ఇన్చార్జి సహేరా భాను, మహిళా నాయకురాలు ధనలక్ష్మి తదితరులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రక్షాబంధన్ సందర్భంగా వేణు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, సోదరభావంతో వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. వేణు రెడ్డి తమకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. కాగా హిందూపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బ్రహ్మకుమారి వివిధ ప్రాంతాల్లో రాఖీలు కట్టారు. అదేవిధంగా సరస్వతీ విద్యా మందిరం విద్యార్థులు న్యాయస్థానం, రెవెన్యూ కార్యాలయం, ఉపకారాగారం తదితర ప్రాంతాల్లో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురం లో ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తెలిపారు. కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు నాలుగో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 31వ తేదీన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను ఓం శాంతి ట్రస్ట్ బ్రహ్మకుమారీలు, మహిళలు మరియు దివ్యాంగులు ఆత్మీయంగా కలిశారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు జిల్లా కలెక్టర్ కి రాఖీలు కట్టి, మిఠాయి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు, అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం

## బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు సిపిఎం ఘన నివాళి.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులు బాలస్వామి, సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఘన నివాళులర్పించారు. 2000 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు నిర్వహించిన పోరాటంలో పోలీసుల కాల్పులకు బలైన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా విద్యుత్ ఛార్జీలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పది వామపక్ష పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ పోరాటం రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారిందన్నారు. ఉద్యమాన్ని అణచివేయాలనే దురుద్దేశంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్తెనపల్లి రామకృష్ణలు అమరులయ్యారని, 22 మందికి బుల్లెట్ గాయాలు కాగా, వందలాది మంది గాయపడ్డారని తెలిపారు. బషీర్‌బాగ్ పోరాటం తర్వాత ప్రజా ఉద్యమాల ఒత్తిడికి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయం నుంచి వెనక్కి తగ్గాల్సి వచ్చిందని నాగరాజు గుర్తుచేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేస్తే అవి అంతరించిపోతాయని ప్రభుత్వాలు భావించడం భ్రమేనని, అణచివేతకు గురైన ఉద్యమాలు మరింత ఉధృతంగా తిరిగి వస్తాయని హెచ్చరించారు. బషీర్‌బాగ్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతున్నాయని, ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన భారీ ప్రజా ఉద్యమం కూడా అదే పోరాట స్ఫూర్తికి నిదర్శనమని తెలిపారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడం ద్వారా సమస్యలను పరిష్కరించలేరని ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించారని, లోకేష్ పాదయాత్ర సందర్భంగా కూడా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లను ప్రజలపై బలవంతంగా రుద్దడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని మోపే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రవి, కేఆర్ఎస్ మన్యం, చల్లా వెంకటయ్య, బుజ్జి, అక్బర్, పవిత్ర, సునీత, ప్రసన్న, తిమ్మప్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా

## కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,పివిఎన్ మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
బిజెపి పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఉద్దేశంతో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు. రేణిగుంట మండలం కుర్ర కాలువ గ్రామంలో కుర్ర కాలువ వేణుముదిరాజ్ ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఆయనకు పార్టీ నాయకులు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన బిజెపి మన ఊరు మన జెండా స్థూపాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామీణ స్థాయి నాయకులను ప్రోత్సహిస్తూ వేణు ముదిరాజు చేసిన ఏర్పాట్లను పివిఎన్ మాధవ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బీడీ బాలాజీ, రాష్ట్ర ఎన్నికల క్షత్రియ డైరెక్టర్ జిపాలెం తేజవతి, రాజా రాయల్, నరేష్ రాయల్, వేణునాయుడు , శ్యాం చంద్ గెలాట్,అశోక్, రమేష్,జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# పారిశుధ్య కార్మికులే అసలైన సమాజ సేవకులు

## - బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ

ప్రజాభూమి, వేంపల్లె
భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో వేంపల్లెలో పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులే అసలైన సమాజ సేవకులని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. ఇళ్లు, ఆసుపత్రులు, రహదారులు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటానికి వారి సేవలే ప్రధాన కారణమని తెలిపారు. అనంతరం పంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు బీజేపీ నాయకులు రాఖీలు కట్టి, వారితో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు సునీల్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి జిల్లా వాల్మీకి అధ్యక్షుడు సదుంశోభన్ బాబు ఆధ్వర్యంలో తిరుపతి వాల్మీకి సర్కిల్ కాడ మరియు మాల్వాడి గుండం వాల్మీకి ఆశ్రమంలో వాల్మీకి మహర్షికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సదుం శోభన్ బాబు మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తలారి బాలయ్య నాగరాజు వెంకటేష్ వి జయలక్ష్మి బుజ్జి, పరిమళ సుబ్రహ్మణ్యం మరియు వాల్మీకి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ క్రైం నెం.175/2019 రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.175/2019 కేసులో దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. 07-06-2019న శ్రీకాళహస్తి--రేణిగుంట రోడ్డుపై రోడ్డుమీద నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ఏడుగురు మృతి చెందగా, మరికొందరు గాయపడినారు. తిరుపతి ప్రథమ అదనపు న్యాయ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, తిరుపతి న్యాయస్థానంలో విచారణ జరపగా, ప్రాసిక్యూషన్ తరఫున హాజరుపరచిన సాక్ష్యాధారాలు మరియు సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నేరం రుజువైనందున, ఈ రోజు నిందితుడు చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన ఫౌండయ్య కుమారుడు టి. దామోదరం (51), దోషిగా, నిర్ధారించారు. అనంతరం న్యాయస్థానం నిందితుడిని సి. ఆర్ .పి .సి. సెక్షన్ 255(2) ప్రకారం దోషిగా రుజువు కావడంతో , ముద్దాయికుఆరు (06) నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.3,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. పోలీసులునిందితుడిని తిరుపతి సబ్ జైలుకు తరలించారు .

# నేడు పాలిటెక్నిక్ లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

## -కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.కృష్ణమూర్తి నాయుడు



ప్రజాభూమి, హిందూపురం
పాలిసెట్--2026లో భాగంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి శనివారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు హిందూపురంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జీ. కృష్ణమూర్తి నాయుడు శుక్రవారం తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు మరో రోజు స్పాట్ అడ్మిషన్లకు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ అనుమతి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా హిందూపురం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందదలచిన విద్యార్థినులు శనివారం ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్‌కు వచ్చే విద్యార్థినులు పరిశీలన కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, రెండు ఫోటోలు, రూ.6,500 ఫీజును వెంట తీసుకురావాలని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆసక్తి కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణమూర్తి నాయుడు కోరారు.

# ప్రజాభూమి

జనరల్

శనివారం , ఆగష్టు 29, 2026



# మహిళ లు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటాలి

**కలెక్టర్ డా. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని మహి ళా అధికారులు నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డా.లక్ష్మీశకు రాఖీ కట్టి మిఠాయి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. లక్ష్మీశ జిల్లాలోని మహి ళ లందరికీ హృదయపూర్వక రాఖీ పండుగ శుభా కాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆత్మీయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలు స్తుం దని అన్నారు. కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో మహిళలు పోషి స్తున్న పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళల భద్రత, సాధికా రత, విద్య, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళ లు అన్ని రంగా ల్లో మరింత ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. మహిళ లకు సమాన అవకాశాలు, గౌరవం, భద్రత కల్పించడం ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నా రు. రాఖీ పండుగ స్ఫూర్తితో పరస్పర ప్రేమ, గౌరవం, సోదరభావంతో సమాజంలో సాను కూ ల వాతావరణాన్ని పెంపొందించుకోవా లని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో ని మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయు రా రోగ్యాలతో వర్ధిల్లాలని, వారి కుటుంబాల్లో



ఆనం దం, శాంతి, సౌభాగ్యం నిండాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆకాంక్షించారు.



# అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు, ఎంపీలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో వర్చువల్ విధా నంలో సమావేశమై వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.కృష్ణాజిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా రెవెన్యూ అధికారి కే. శ్రీధర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సంద ర్భంగా విజన్ యాక్షన్ యూనిట్స్, పి-4 కార్యక్రమాల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి సమీ క్షించి, ఆ యా కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత కాలవ్యవధిలో సాధించేలా అధికారులు, ప్రజా ప్రతిని ధులు సమ న్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సిపిఓ ఎస్ ఉమాదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రా వు, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్ తదితర శాఖల అధికారు లు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాభూమి, వేంపల్లె
1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో పదో తరగతి చదివిన విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ఒకచోట కలుసుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు చాలాకాలం తర్వాత కలుసుకోవడంతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరి కుటుంబ వివరాలు, పిల్లల చదువులు, ఉద్యోగ, వ్యాపార రంగాల్లోని ప్రస్తుత పరిస్థితులను పరస్పరం తెలుసుకు న్నారు. చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి అల్పాహార విందు ఏర్పాటు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గురురాజ ప్రసాద్, విజయ్ కుమార్, వేమయ్య, రవిశంకర్, గడ్డం శ్రీనివాసులు, రాఘవ, చెన్నకేశవులు, మైకేల్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ



ప్రజాభూమి,సింహాద్రిపురం
అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. శుక్రవారం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్వగృ హంలో రక్షాబంధన్ వేడుకలు సందర్భంగా ఆయన సోదరి మారెడ్డి పద్మలత బీటెక్ రవికి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన సోదరి పద్మలతను అక్షింతలు వేసి దీవిం చారు.ఈ సందర్భంగాఅన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని బీటెక్ రవి ఆకాంక్షించారు.

# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కారం రవీందర్‌రెడ్డి!

ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ జనమాల గురవయ్య



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తిలోని శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామివారిని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన వారికి సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనా మాల గురవయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి ఆశీర్వచ నాలు అందించి, శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదా లను అందజే శారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ మర్రు నారాయ ణరావు కుటుం బ సభ్యులు కూడా పాల్గొన్నారు.విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ సమతుల్య ప్రగతిస్వామివారి దర్శనం అనంతరం కారం రవీందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రగతి, ప్రజల బంధంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండూ గణనీయంగా పురోగతి సాధిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం హైదరాబాద్ కేంద్రంగానే వ్యాపారాలు, పెట్టుబడులు సాగేవని, విభజన



అనంతరం అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు ఏపీలోని ఇతర జిల్లాలు సైతం ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని కొనియాడారు. రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా ప్రజలు, వ్యక్తులుగా వేరుపడలేదని, ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య సోదరభావం నిరంతరం కొనసాగుతోందన్నారు. ఏపీకి చెందిన ఎందరో ప్రజలు, ఉద్యోగులు నేటికీ హైదరాబాద్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తున్నారని, వారిని తెలంగాణ ప్రజలు ఆత్మీయంగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే శ్రీకాళహస్తి క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని హర్షం వ్యక్తం చేశారు. తిరుమల, శ్రీకాళహస్తి వంటి ఏపీలోని ప్రముఖ పుణ్యక్షే త్రాలకు తెలంగాణ నుంచి భక్తుల రాక ఏటికేడు గణనీయంగా పెరుగుతోందని, రెండు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య కుటుంబ సభ్యులు. రఘు.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# 21 ఏళ్ల వైద్య విద్యార్థి... లండన్ నుంచి భారత్‌కు ఒక ప్రశ్నతో వచ్చాడు!

నోట్‌బుక్‌లో మొదలైన ఆలోచన AAIC వేదిక వరకు... ఇప్పుడు ఆ ఆలోచన నిజమో కాదో తేల్చేందుకు భారత్‌లోనే పరీక్షించాలని కోరుతున్న ఉదయ్
"విఫలమైనా నేర్చుకుంటాం... విజయమైతే భారత్ గర్విస్తుంది."



కేవలం 21 ఏళ్ల వయసులోనే వైద్య విద్యార్థిగా అంతర్జాతీయ అల్జీమర్స్ పరిశోధనా వేదికపై తన ఆలోచనలను పరిచయం చేసిన ఉదయ్ చినప్ప మారిసూసే, ఇప్పుడు తన పరిశోధన లకు తదుపరి అడుగు భారత్‌లోనే పడాలని కోరుకుంటున్నారు. ఫిలిప్పీన్స్‌లోని AMA School of Medicineలో మూడో సంవత్సరం వైద్య విద్య చదువుతున్న ఉదయ్, 2026లో లండన్‌లో జరిగిన Alzheimer's Association International Conference (AAIC)లో అల్జీమర్స్ వ్యాధికి సంబంధించిన రెండు కొత్త పరిశోధనా ఆలోచనలను సమర్పించారు.

ఒక ఆలోచనలో ఇన్‌ఫెక్షన్ల వల్ల శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో వచ్చే మార్పులు అల్జీమర్స్ వ్యాధితో ఎలా సంబంధం కలిగి ఉండవచ్చో పరిశీలిం చారు. మరో ఆలోచనలో Amyloid-beta, Tau వంటి అల్జీమర్స్‌కు సంబంధించిన పదార్థాలను లక్ష్యంగా చేసుకునేలా IgG3 యాంటీబాడీని అభివృద్ధి చేసే అవకాశం గురించి ప్రతిపాదించారు.

అయితే ఇవి ఇప్పటికీ పరిశోధనా ఆలోచనలే. ఇవి చికిత్సగా నిరూపించబడ లేదని ఉదయ్ స్పష్టం చేస్తున్నారు.అందుకే ఆయన ఇప్పుడు అడుగుతున్న ప్రశ్న
"దీనిని పరీక్షిద్దామా?"

తన ఆలోచనలు విదేశాల్లోనే పరీక్షించబడాలని కాకుండా, భారత్‌లో పుట్టిన ఆలోచనలకు భారత్‌లోనే పరీక్షలు జరిగి, అవి అభివృద్ధి చెందాలని ఉదయ్ కోరుకుంటున్నారు.భారతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ఆసుపత్రులు, వైద్యులు, శాస్త్రవేత్తలు, బయోటెక్నాలజీ సంస్థలు తన ఆలోచన లను పరీక్షించాలని ఆయన కోరుతున్నారు."శాస్త్రానికి ఒక ఆలోచనను నమ్మాల్సిన అవసరం లేదు. ఆధారం కావాలి. పరీక్షించగలిగే ప్రతి ఆలోచనకు ఒక అవకాశం ఇవ్వాలి. అది విఫలమైతే మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. అది నిజమని తేలి మంచి ఫలితాలు ఇస్తే... అది మన దేశానికి గర్వకారణం."

**యువతకు పరిశోధనలో అవకాశం**

యువత తమ కొత్త ఆలోచనలను శాస్త్రీయంగా పరీక్షించుకునేలా సహాయం చేయాలనే ఉద్దేశంతో Immunest Research Hub అనే పరిశోధనా వేదికను అభివృద్ధి చేసే ప్రయత్నంలో ఉదయ్ ఉన్నారు. అలాగే Curelicious పేరుతో ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారంపై ఆధారపడిన ఉత్పత్తుల ఆలోచన లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో ఫంక్షనల్ చాక్లెట్, ఇమ్యూన్-బ్యాలెన్స్ టీ ఉన్నా యి. వీటిలో చాక్లెట్‌కు పేటెంట్ రక్షణ కలిగి ఉండగా, ఉత్పత్తిని మరింత అభివృద్ధి చేయడానికి, దాని మేధో సంపత్తి హక్కులను (IP) పొందేందుకు లేదా భాగస్వా మ్యంగా అభివృద్ధి చేసేందుకు సంస్థలతో చర్చలకు సిద్ధంగా ఉన్నారు. అయితే వైద్యపరమైన ఉపయోగాలను చెప్పే ముందు సరైన పరీక్షలు, భద్రతా పరిశీలనలు మరియు అనుమతులు అవసర మని ఆయన చెబుతున్నారు. అల్జీమ ర్స్‌తో పాటు వయసు పెరిగే ప్రక్రియ, Hyperbaric Oxygen Therapy, శరీరంలోని మార్పు లను ముందుగానే గుర్తించే బయోమార్కర్లు వంటి అంశాలపై కూడా ఆయన ఆసక్తి చూపుతు న్నారు. కానీ ఈ ప్రయాణం వెనుక ఉన్న అసలు ఆలోచన చాలా సులభం—"వయసు తక్కువని కారణంగా ఒక ఆలోచనను తిరస్కరించకూడదు. అది పనిచేస్తుందో లేదో పరీక్షించాలి."తన ప్రయాణంలో తన తండ్రి శ్రీ ఆంథోనీ ఫిల్మిన్ మారిసూసే, తన పాఠశాల Seventh-day Adventist High School, అలాగే AMA School of Medicineలోని అధ్యాపకులు, మార్గదర్శకులకు ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు. తన విజయాల్లో దేవుడి ఆశీర్వాదాన్ని కూడా ప్రత్యేకంగా గుర్తుచేస్తున్నారు."పాఠశాల నాకు పునాది ఇచ్చింది. వైద్య విద్య శాస్త్రాన్ని నేర్పిం ది. పరిశోధన ప్రశ్నించడం నేర్పింది. ఇప్పు డు ఆ ప్రశ్నలకు సమాధానం పరీక్షల ద్వారా రావాలి."అందుకే ఉదయ్ శాస్త్రవే త్తలకు, పరిశోధనా సంస్థలకు ఇస్తున్న సందే శం ఒక్కటే—"నా ఆలోచనను నమ్మా ల్సిన అవసరం లేదు... ఒకసారి పరీక్షిం చండి."ఆ తర్వాత నిర్ణయం తీసుకునేది మనం కాదు... ఫలితాలు.



# రూ. 1,00,648 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

**- 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతి పాదనల ఆవిష్కరణ**

**- గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రూ. 17,148 కోట్లు అదనం**

**- ప్రాధాన్య రంగానికి రూ. 38,173 కోట్ల రుణ ప్రతిపాదనలు**

**- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో బ్యాంకులు చోదక శక్తిగా నిలవాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తు న్న పథకాలు, కార్యక్రమాలను విజయ వంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 1,00,648 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాం కు లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. బ్యాంకింగ్, సీఎఫ్ఎల్ అధికారులతో కలిసి 2026-27 వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎల్‌డీఎం.. గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగ తి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాం క్ లింకేజీ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్ర మాలు తదితరాలను పీపీటీ ద్వారా వివ రించా రు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రంగానికి రూ. 14,736 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 20,614 కోట్ల రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగానికి రూ. 38,173 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ. 62,475 కోట్ల మేర లక్ష్యాలను రుణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,823 కోట్ల రుణాలను ప్రతి పాదించినట్లు తెలిపారు. గతేడాది రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనలో బ్యాం కులు మంచి ప్రగతి కనబరిచాయని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి, లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్యం లబ్ధిదారులకు చేరాలంటే ప్రభుత్వ యం త్రాం గంతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థ కూడా వేగంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అన్ని ప్రగతి సూచికల స్కోరును ఏ ప్లస్ కేటగిరీకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచే యాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా లబ్ధిదారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ పనితీరుకు అద్దంపడుతోందని.. అందువల్ల లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో బ్యాంకులు చోదక శక్తిగా నిలవాలని, నిర్దేశిత గడువు లోగా సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, 'స్వయం' బ్రాండ్ ద్వారా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మరింత మార్కెట్ కల్పించేందుకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు రుణాలను వేగంగా మంజూరు చేయాలని సూచించారు. నాబార్డ్, ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్, ఆర్థిక అవగాహన కార్యక్ర మాలను పెద్దఎత్తున నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్‌బీఐ ఎల్‌డీవో రోహిత్ అగర్వాల్, ఎల్‌డీఎం పి.వెంకట సుబ్బయ్య, ఆర్‌సేతి డైరెక్టర్ వి.అమరేశ్వరరెడ్డి, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ స్టేట్ హెడ్ బాబూరావు, వివిధ బ్యాంకుల అధికారులు, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677